పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 64 | శుక్రవారం 5-6-2026 | పేజీలు 12 | వెల 5/-

## సాగునీటి వనరుల విస్తరణకు
# ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- నెట్టెంపాడు ప్రాజెక్టు పనుల పరిశీలన
- పంప్ హౌస్ పురోగతిపై సీఎం సమీక్ష
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి
- వేగంగా పనులు పూర్తి చేయాలని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి



**గద్వాల, జూన్ 4 : మీడియా టుడే**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని స్టేజీ-1 పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధారూర్ మండలం గూడెందొడ్డి వద్ద కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పంప్ హౌస్ నిర్మాణ పురోగతి, మిగిలిన పనులు, ప్రాజెక్టు పూర్తయ్యే గడువు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పనుల్లో నాణ్యతను కాపాడుతూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు త్వరితగతిన సాగునీటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను



పరిశీలించిన ముఖ్యమంత్రి, ఆ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం కోయిల్ సాగర్ ప్రాజెక్టు, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీల నిర్మాణ ప్రాంతాలను, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యామ్ ప్రాంతాన్ని వైమానిక సర్వే ద్వారా పరిశీలించారు. గూడెందొడ్డి చేరుకున్న ముఖ్యమంత్రి నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన లఘు చిత్రాన్ని వీక్షించి ప్రాజెక్టు ప్రాముఖ్యతపై అధికారులతో చర్చించారు. ఈ పథకం పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత బలం చేకూరుతుందని అధికారులు వివరించారు. రాష్ట్రంలో సాగునీటి వనరుల విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి రైతులకు స్థిరమైన నీటి వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పర్యటనలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

## ఇండియా కూటమి
# భేటీకి నై..

### డీఎంకే సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ, జూన్04: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం-ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. ఈ కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే-కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది.

# నిమ్రా కేఫ్‌లో కేటీఆర్ సందడి..

- ఇరానీ చాయ్ రుచిని ఆస్వాదించిన కేటీఆర్
- పాతబస్తీ సంస్కృతికి ప్రశంసలు
- నిమ్రా కేఫ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు



**హైదరాబాద్, జూన్ 4 మీడియా టుడే**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతాన్ని సందర్శించి చార్మినార్ సమీపంలోని ప్రముఖ నిమ్రా కేఫ్ అండ్ బేకరీకి వెళ్లారు. పాతబస్తీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఇరానీ చాయ్‌తో పాటు ప్రసిద్ధ ఉస్మానియా బిస్కెట్లను ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనలో భాగంగా చార్మినార్ సమీపంలోని నిమ్రా కేఫ్‌ను సందర్శించిన కేటీఆర్‌కు కేఫ్ యాజమాన్యం ఘన స్వాగతం పలికింది. అక్కడి సందర్శకులు, స్థానిక ప్రజలతో కొంతసేపు ముచ్చటించిన ఆయన పాతబస్తీ ప్రత్యేకతలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన కేటీఆర్, హైదరాబాద్ పాతబస్తీకి వెళ్లినప్పుడు ఇరానీ చాయ్ రుచి చూడకుండా పర్యటన పూర్తి కాదని వ్యాఖ్యానించారు. చార్మినార్ పక్కనే ఉన్న నిమ్రా కేఫ్‌లో ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్లను ఆస్వాదించడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన పాతబస్తీ సంస్కృతి, ఆహార సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నాయని కేటీఆర్ అన్నారు. నగర చరిత్ర, వారసత్వాన్ని ప్రతిబింబించే ఇలాంటి ప్రదేశాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేఫ్ సందర్శన సందర్భంగా నిమ్రా బేకరీ అధినేత, యువ పారిశ్రామికవేత్త అస్లాం బిన్ అబూద్ కేటీఆర్‌కు స్వాగతం పలికారు. తమకు ఆప్యా యంగా ఆతిథ్యం ఇచ్చిన యాజమాన్యానికి, సిబ్బందికి కేటీఆర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ పర్యటనతో నిమ్రా కేఫ్ వద్ద సందడి నెలకొంది. పలువురు అభిమానులు, స్థానికులు ఆయనతో కలిసి ఫొటోలు దిగగా, పాతబస్తీ సంస్కృతికి గుర్తింపుగా నిలిచిన ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ల ప్రత్యేకత మరోసారి చర్చనీయాంశమైంది.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- షాపింగ్ కాంప్లెక్స్‌లో చెలరేగిన మంటలు
- అప్రమత్తంగా స్పందించిన సహాయక బృందాలు
- పెద్ద ప్రమాదాన్ని తప్పించిన అధికారులు




**హైదరాబాద్, జూన్ 4 మీడియా టుడే**

నగరంలోని అమీర్‌పేట ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అమీర్‌పేట నుంచి ఎస్ఆర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో మెట్రో స్తంభం సంఖ్య 1043 సమీపంలో ఉన్న రెండంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో ఈ ఘటన జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. షాపింగ్ కాంప్లెక్స్ నుంచి దట్టమైన పొగలు, భారీ మంటలు ఎగిసిపడటంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖతో పాటు హైడ్రా నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా విపత్తు స్పందన బృందాలు, అగ్నిమాపక శాఖ సిబ్బంది అత్యవసరంగా సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన అధికారులు మంటలు మరింత వ్యాపించకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. మంటలు చెలరేగిన భవనానికి ఆనుకుని పలు దుకాణాలు, వ్యాపార సముదాయాలు ఉండటంతో ప్రమాదం మరింత పెరిగే అవకాశాలు కనిపించాయి. అయితే అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు నిరంతరంగా నీటి ధారలను ప్రయోగించారు. భవనం వెనుక భాగంలో ఉన్న భోజనశాల, పక్కనే ఉన్న ఇతర వ్యాపార సముదాయాలకు మంటలు వ్యాపించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. దీంతో భారీ ఆస్తినష్టం, మరింత ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. హైడ్రా విపత్తు స్పందన బృందాలు అగ్నిమాపక సిబ్బందితో భుజం భుజం కలిపి పనిచేశాయి. మంటలు చెలరేగిన ప్రాంతంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రాకపోకలను నియంత్రించడం, సహాయక చర్యలకు అనుకూల పరిస్థితులు కల్పించడం వంటి కార్యక్రమాలను వేగంగా చేపట్టాయి. దాదాపు 20 మంది విపత్తు స్పందన సిబ్బంది మంటలను అదుపు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఘటన సమాచారం అందుకున్న హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

సహాయక చర్యల పురోగతిని పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అటవీ, అగ్నిమాపక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురావడంపై దృష్టి సారించారు. అగ్నిప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు రాకపోకలను మళ్లించి పరిస్థితిని చక్కదిద్దారు. మంటల కారణంగా భవనంలోని కొన్ని దుకాణాలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అయితే ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే అంశంగా మారింది. మంటలు చెలరేగడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర సాంకేతిక కారణాలు ఉండవచ్చని అనుమానిస్తున్నప్పటికీ పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. అప్రమత్తంగా స్పందించిన అగ్నిమాపక శాఖ, హైడ్రా విపత్తు స్పందన బృందాల కృషితో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభినందించారు.

## రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ



న్యూఢిల్లీ, జూన్04: **మీడియా టుడే**

రాజ్యసభ ఎన్నికలు, ఒడిశా ఉప ఎన్నికకు సంబంధించి బీజేపీ తన అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. మొత్తం 11 మంది అభ్యర్థుల తో జాబితాను ప్రకటించింది. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీ అభ్యర్థులుగా సతీశ్ పూనియా, అల్కా గుర్జర్, మధ్యప్రదేశ్ నుంచి తరుణ్ చుగ్, రజనీశ్ అగ్రవాల్, అరుణాచల్ ప్రదేశ్ నుంచి తాయ్ తాగాక్, మణిపూర్ నుంచి శారదా దేవిని బరిలోకి దింపింది. గుజరాత్ నుంచి రాజూభాయ్ శుక్లా, ముకేశ్‌భాయ్ రాథ్వా, మాన్‌సింగ్ పర్మార్, జితేంద్రసింగ్, మేఘ్‌జీభాయ్ కంజారియా బరిలో నిలిచారు. ఇక ఒడిశా రాజ్యసభ ఉపఎన్నికలో దేబాశిష్ సామంతరాయ్‌ను బీజేపీ రంగంలోకి దించింది.జూన్ 18న ఎగువ సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకే అని విశ్లేషకులు అంటున్నారు. 245 సభ్యులున్న రాజ్యసభలో ఎన్డీయే కూటమి సంఖ్యా బలం 148కాగా, బీజేపీ ఎంపీలు 113 మంది ఉన్నారు. ఇక రాజ్యసభ ఎంపీలు హర్దీప్ సింగ్ పురీ, దినేశ్ శర్మ, అరుణ్ సింగ్, ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్‌ల పదవీ కాలంలో కూడా నవంబర్‌లో పూర్తికానుంది.

# పంట వ్యర్థాల దహనంపై మంత్రి హెచ్చరిక

**- ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన - కొహెడ మార్కెట్ ఏర్పాట్ల సమీక్ష - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, జూన్ 4 మీడియా టుడే**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాల నేపథ్యంలో రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. భారత వాతావరణ శాఖ ఎల్-నినో ప్రభావంపై హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, తక్కువ నీటితో పండే పంటలు, వర్షాభావాన్ని తట్టుకునే రకాలపై విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. గ్రామసభల ద్వారా రైతులకు అవసరమైన సమాచారం అందించి పంటల ప్రణాళికలను వివరించాలని అధికారులకు ఆదేశించారు. లిఫ్ట్ సాగు, బోర్‌వెల్ ఆధారిత ప్రాంతాల్లో తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే వరి రకాలను ప్రోత్సహించడంతో పాటు ఆరుతడి పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని మంత్రి పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక జరిగేలా వ్యవసాయ విస్తరణ సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. పంట వ్యర్థాల కాల్చివేతలపై మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని పేర్కొన్నారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా కాల్చివేతలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 6న కొహెడలో నిర్మించనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను కూడా మంత్రి సమీక్షించారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర మార్కెటింగ్ రంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయశాఖకు చెందిన ఆస్తుల పరిరక్షణపై కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఖాళీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఖాళీ భూములను లీజుకు ఇవ్వడం లేదా విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఎరువుల పంపిణీ, వినియోగ పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎరువుల యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు తెలిపిందని మంత్రి వెల్లడించారు. ఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 04**
జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం

**రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్‌డరోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు గ్రామంలో ఉన్న బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివరణకు కృషి చేయలి**

**మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి**

**తంగళ్ళపల్లి మండలం తడూర్ గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 04**
ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్ళపల్లి మండలం తడూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌డరోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నరు. వాహనదారులు తమ స్వీయారక్షణార్ధం,కుటుంబ క్షేమం కొరకు తప్పని సరిగా హెల్మెట్ సిట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నపడం, ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లో ఉన్న రహదారి భద్రతా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు జిల్లా షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్, కాలేజ్,పని చేసే ప్రదేశాల్లో మహిళలు విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే నిర్భయంగా షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్ ని సంప్రదించాలని సూచించారు.భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తు మాధకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు ఎ డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేందర్ చారి, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ వికాస్ సింగ్ అరెస్ట్

**61 కేసుల్లో నిందితుడు - దొంగసొమ్ము కొనుగోలు చేసిన బంగారం వ్యాపారులపై కూడా కేసులు**





**వికారాబాద్, మీడియా టుడే జూన్ 4:**
వికారాబాద్ పట్టణంలోని మణికంఠ నగర్ కాలనీలో గత నెలలో జరిగిన చోరీ కేసును జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించి, అంతర్రాష్ట్ర కరుడుగట్టిన దొంగ వికాస్ సింగ్ అలియాస్ తేజా సింగ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాగా, ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా పరిధిలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.గత నెల 1వ తేదీన ఓ ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలు, నగదును అపహరించిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు, నిఘా సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని గుర్తించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ అంజయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం నిందితుడిని అదుపులోకి తీసుకుంది.పోలీసుల విచారణలో నిందితుడు సంచలన విషయాలు వెల్లడించాడు. 16 ఏళ్ల వయసులోనే నేర జీవితాన్ని ప్రారంభించిన అతనిపై గతంలో 34 కేసులు నమోదయ్యాయి. జైలు శిక్ష అనంతరం విడుదలైనప్పటికీ తన నేర కార్యకలాపాలను కొనసాగిస్తూ వికారాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి తదితర ప్రాంతాల్లో 27 చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఈ కేసులతో కలిపి అతనిపై మొత్తం 61 కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. దొంగతనాల ద్వారా సంపాదించిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడపడమే కాకుండా, స్వగ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానికంగా మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకునేందుకు ప్రయత్నించినట్లు విచారణలో తేలింది.

**దొంగసొమ్ము కొనుగోలు చేసిన వ్యాపారులపై చర్యలు**
నిందితుడు దొంగిలించిన బంగారు ఆభరణాలను ఉత్తరప్రదేశ్‌లోని పలువురు బంగారం వ్యాపారులకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. దొంగసొమ్ము కొనుగోలు చేయడమే కాకుండా నేరాలకు ప్రోత్సహించినట్లు విచారణలో తేలడంతో సంబంధిత వ్యాపారులపై కూడా ఆర్గనైజ్డ్ క్రైమ్, ఆర్మ్స్ యాక్ట్ తదితర చట్టాల కింద కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు.నిందితుడి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, 5 ఎంఎం పిస్తోల్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును విజయవంతంగా ఛేదించిన డీఎస్పీ అంజయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా అభినందించి రివార్డులు ప్రకటించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 5 వదశలో భాగంగా స్పెషల్ వార్డు సభల నిర్వహణ



**హాలియా టౌన్: నల్లగొండ జిల్లా(మీడియా టు డే)**
పురపాలక సంఘం హాలియా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పురపాలక సంఘం హాలియా గౌరవ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారి అధ్యక్షతన 1,2,3 వార్డుల వార్డు సభ కార్యక్రమాన్ని హాలియా పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ చింతల చంద్రా రెడ్డి గారు ప్రసంగిస్తూ ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన వివిధ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్స్, ప్రధాన రహదారుల వెంబడి వ్యర్థాలను తొలగించే కార్యక్రమం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు జూట్ మరియు గుడ్డతో తయారుచేసిన సంచులను వినియోగించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి గారు ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్ నల్లగొండ గారి ఆదేశాలనుసారం ఘన వ్యర్థాల నిర్వహణ 2026 రూల్స్ ను వివరిస్తూ మన ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను తడి,పొడి మరియు సానిటరీ వేస్ట్, స్పెషల్ కేర్ వేస్ట్ నాలుగు రకాలుగా విభజించాలని, అదేవిధంగా కొత్తగా నిర్మాణాలను చేపట్టేవారు ప్రతి ఒక్కరు వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు నిర్మించాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని స్వచ్ఛ ప్లాస్టిక్ బ్యాన్ ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. అనంతరం స్పెషల్ వార్డు సభల కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ ప్రధాన సమస్యలను పరిష్కరించుటకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ప్రభుత్వ స్కీం పొందిన లబ్ధిదారులు మాట్లాడడం ,వార్డు ప్రజల నుండి పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్,3వ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి మండల అగ్రికల్చర్ ఆఫీసర్, పట్టణ పుర ప్రముఖులు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాల ఆర్.పి లు,మహిళలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉద్యోగం సాధించిన అరవిండ్‌కు సన్మానం



**భైంసా జూన్ 04 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన గంగాధర్ రోల్లా అరవింద్ ఇటీవల్ల భారత ప్రభుత్వం ఆర్మీ అగ్ని వీర్ నోటిఫికేషన్ విడదల చేయడంతో అరవింద్ పట్టుదలతో ప్రతి రోజు ఫిజికల్ ప్రాక్టీస్ చేసి ఈవెంట్స్ లో రన్నింగ్ కొట్టి ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారు ఈ విషయం తెలుసున్న గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి, వార్డ్ మెంబర్ పాతర్ల నరేష్, పోల్కం సాయినాథ్, కలసి అరవింద్ నివాసానికి వెళ్లి సన్మానం చేశారు. గ్రామాల్లోని యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావాలని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేగాం గ్రామంలో ఆర్మీలో ఉద్యోగాలు చేస్తున్న వారని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణలో పాలుపంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లక్ష్యం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**మీడియా టుడే హన్మకొండ జిల్లా/దామెర మండలం: జూన్ 4:**
ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించడం, గ్రామాలను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా దామెర మండలం ఉరుగొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలను చేరవేసే అత్యంత ప్రభావవంతమైన వేదికలని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని, పంట మార్పిడి విధానాలను పాటించాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై అవగాహన పెంపొందించుకుని అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఇంట్లో తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు పెంపొం దించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు .ఊరుగొండనుఆదర్శ గ్రామంగా, జాతీయ పంచాయతీ అవార్డులకు అర్హత సాధించే స్థాయికి తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సీజనల్ వ్యాధుల నివారణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆవిష్కరించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారులు, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సౌకర్యాల విస్తరణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.అంతకుముందు దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని కంపోస్ట్ షెడ్ లో నిర్వహిస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్, చెత్త నుంచి కంపోస్ట్ ఎరువుల తయారీ ప్రక్రియను మరింత మెరుగుపరచి నాణ్యమైన సేంద్రియ ఎరువులు ఉత్పత్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరంఉరుగొండలో నిర్వహించిన బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి బడీఈడు పల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలని, ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల వంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, రవి యాదవ్, డీఆర్డీఓ మేన శ్రీను, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, జెడ్పి సీఈఓ శేషాద్రి, డీఈఓ గిరిరాజ్ గౌడ్, అడిషనల్ డిఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, మండల స్థాయి వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మీడియా టుడే

శుక్రవారం, జూన్ 5, 2026

## నాచేపల్లిగ్రామంలోఉపాధిహామీకూలీలకు మజ్జిగపంపిణీచేసినదొండ వీరబాబు

**నేలకొండపల్లి జూన్ 4 మీడియా టుడే**



నేలకొండపల్లి మండలపరిధిలోని నాచేపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు పని చేస్తుండగా వారి వద్దకు వెళ్లి గురువారం అదే గ్రామానికి చెందిన దొండ వీరబాబు మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య మౌనిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొండ వీరబాబు.ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాచేపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ముంద్ర నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొలికపొంగువెంకటేశ్వర్లు(కె వి ఎల్) ఆశయాన్ని సాధిస్తాం

### ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పగిడి కత్తుల వీదయ్య

**నేలకొండపల్లి జూన్ 4 మీడియా టుడే**




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) ఖమ్మం తాలూకా అధ్యక్షుడు కోలిక పొంగు వెంకటేశ్వర్లు.42వ, వర్ధంతిని పుర స్కరిం చుకొని గురువారంసమాధి విశ్వగుచ్చం గురించిఘనంగానివాళులర్పించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ.అంతరాలు లేని సమాజ నిర్మాణంలో భాగముగా ప్రగతశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం. ఫుల్ టైం మార్ పనిచేస్తూ,వేసవి సెలవులలో విలేజ్ క్యాంపులో భాగంగా ఆదివాసి ప్రజలను చైతన్య పరచుట కోసం వేలూరుపాడు మండలంలో తిరుగుతున్న సమయంలోనే కామెర్ల వ్యాధి సోకింది. దీంతో వెంటనే ఖమ్మం పట్టణంలోని వెంకటరెడ్డి ఆస్పటల్ లో చేర్పించి చికిత్స పొందుతూ ఆయన మరణించారని ఈదయ్య పేర్కొన్నారు.

## ములుగు జిల్లాలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

### ఇంచర్ల అర్బన్ పార్కులో రేపు ప్రత్యేక కార్యక్రమాలు

**ములుగు జిల్లా జూన్04( మీడియా టుడే)**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీ (రేపు) ములుగు జిల్లాలోని ఇంచర్ల అర్బన్ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు .జూన్ 1 నుండి జూన్ 12 వరకు రూపొందించిన ప్రత్యేక పర్యావరణ ఇతివృత్త కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. రేపు ఉదయం 7:30 గంటల నుండి 8:30 గంటల వరకు జరిగే ఈ వేడుకలకు గౌరవ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గౌరవ అతిథులుగా ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ భోర్ఖడే హేమంత్ సహదేవరావు (×ూూ), ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ (×ూూ), మరియు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (కాళేశ్వరం సర్కిల్) డాక్టర్ బి. ప్రభాకర్ (×ఖీూ) లతో పాటు పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు.ఈ పర్యావరణ మహోత్సవంలో భాగంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా సాంప్రదాయ మొక్కలు నాటే కార్యక్రమం (సెరేమోనిల్ ప్లాంటేషన్ ), ప్రదర్శన స్టాళ్ల సందర్శన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, మరియు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ (గ్రీన్ ప్లేడ్జి ) నిర్వహిస్తారు. అడవుల విస్తరణ మరియు ప్రకృతి సమతుల్యతపై అవగాహన కల్పించడంతో పాటు, మానవ-వన్యప్రాణుల ఘర్షణలో (హ్యూమన్ వైల్డ్లైఫ్ కన్ఫ్లిక్ట్ ) నష్టపోయిన బాధితులకు పరిహారం చెక్కులు, డ్రోన్లు, చందనం మొక్కలు, మరియు పర్యావరణ హిత జ్యూట్ బ్యాగులను పంపిణీ చేయనున్నారు. ఈ పర్యావరణ మహోత్సవాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులు (అ/ఎ ఖీ=ూ లాయక్ హుస్సేన్ - 9440291367) కోరారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలిబిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:జూన్ 04(మీడియా టుడే)**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గోదావరిఖనిలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి ప్రత్యేక వార్డు సభలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, స్థానిక అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, కార్పోరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అవకాశవాద రాజకీయాలు చేసే పవన్ నోరు అదుపులో పెట్టుకో

### ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి



**నేలకొండపల్లి జూన్ 4 మీడియా టుడే**

2019ఎన్నికల్లో సొంతంగా గెలిచే రాజకీయబలంలేక కమ్యూనిస్టుల వెంటా తిరిగిన పవన్‌కళ్యాణ్‌కు.నేడు వారు శత్రువులుగా కనిపి స్తున్నారా? అంటూ జనసేన అధినేత అవకాశవాద రాజకీయాలపై ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం నేలకొం డపల్లిలోని కర్నాటి కృష్ణయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయనమాట్లాడు తూ దేశంలో యువత నిరుద్యోగంతో నడిరోడ్డున పడుతుంటే, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతుంటే పాలకుల వైఫల్యాలను ప్రశ్నించడం చేతకాని పవన్, కేవలం పాలకుల మెప్పు కోసమే కమ్యూనిస్టులపై విషం చిమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు. కమ్యూనిస్టుల త్యాగాలపై నోరుపారేసుకుంటే యువత చూస్తూ ఊరుకోదని, పవన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్మికులకు లభించిన 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, పేదలకు భూమి దక్కేలా చేసిన భూసంస్కరణలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ఒక్క రోజైనా లాఠీ దెబ్బలు తిన్న చరిత్ర లేని పవన్ కళ్యాణ్‌కు త్యాగాల చరిత్రను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలపై దుష్ప్రచారాన్ని సాగిస్తే ప్రజా క్షేత్రంలో పవన్ కళ్యాణ్‌ను నిలదీసి తగిన బుద్ధి చెబుతామని శ్రీనాథ్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఆలేటి ఉమామహేష్,బాలిన కృష్ణంరాజు, రంజిత్ ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బుధవారం రోజు రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ తొలగింపుపై స్పెషల్ డ్రైవ్

### మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

### వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తింపు

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 04**

జిల్లా వ్యాప్తంగా బుధవారం రోజు అర్ధరాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ , నంబర్ ప్లేట్, తొలగింపు పై స్పెషల్ తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ....జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం , వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించి వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ మార్ఫింగ్ చేసి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, విస్తృతంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం రోజున జిల్లా వ్యాప్తంగా రాత్రి వరకు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన, కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు తన వాహనానికి నంబర్ ప్లేట్‌ను స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ఏర్పాటు తెలిపారు.వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఉండడం వల్ల దొంగిలించబడిన వాహనాలను సులభంగా గుర్తించడంతో పాటు,నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందన్నారు. వాహనదారులకు గమనిక జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపిపారు



## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

### రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలి

### ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు జిల్లా వెంకటాపురం జూన్ 04( మీడియా టుడే)**

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని,ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని, డీఆర్‌డీఏ, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తామని తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాల ప్రయోజనాలు సకాలంలో అందాలంటే నమోదు కీలకమని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలు అధికంగా పాల్గొనాలని, ఉపాధి పనుల్లో కార్మికుల భాగస్వామ్యం పెరిగితే గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు లభించే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గీతంలో ముగిసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 4 :**

'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం నిర్వహించింది. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, వినూత్న బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గది బోధనలో శాస్త్రీయ జిజ్ఞాస, క్రియాశీల అభ్యాసం, భావనాత్మక స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. ఈ ఆర్పీడీపీ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒక చోట చేర్చింది. నిపుణుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముఖాముఖి ద్వారా, ఇందులో పాల్గొన్నవారు అధునాతన భౌతికశాస్త్ర భావనలు, ఆధునిక విద్యా సాంకేతికతలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, సిమ్యులేషన్లు, సమర్థవంతమైన విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, స్వయంగా తయారు చేసుకునే (డీఐవై) ఫిజిక్స్ కిట్లు, వినూత్న తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మదింపు పద్ధతులు వంటి అనేక సమకాలీన అంశాలను చర్చించారు. తొలిరోజు, గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, విశిష్ట ఆచార్యులు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా, ప్రొఫెసర్ జి. రవికుమార్, ఐఐటీ మద్రాసు పూర్వ ఆచార్యుడు



ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ విబోర్ సింగ్, బార్క్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు వంటి ప్రఖ్యాత భౌతికశాస్త్ర విద్యావేత్తలు,పరిశోధకులు ఉపన్యాసాలు, ముఖాముఖి నిర్వహి ంచారు. అధునాతన భౌతిక శాస్త్ర భావనలు, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, సమర్థవంతమైన తరగతి గది, ప్రయోగశాల బోధనా పద్ధతులపై వారు చర్చించారు. విద్యార్థుల భాగస్వామ్యాన్ని, భావనాత్మక అవగాహనను మెరుగుపరచడానికి ప్రత్యక్ష ప్రయోగాలు, ప్రదర్శనలు, అనుకరణలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులను ఇందులో పొందుపరిచారు. చివరి రోజున, భౌతికశాస్త్ర విద్య, బోధనా పద్ధతులు, అభ్యసన మదింపుపై ఒక ప్రత్యేక సదస్సును హైదరాబాదులోని మానుకు చెందిన ప్రొఫెసర్ వనజ, హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ దీపా చారి, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ సంయుక్తంగా నిర్వహించారు. పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో, ఈ సదస్సు అభ్యాసకుడి-కేంద్రీకృత బోధనా పద్ధతులు, తరగతి గదిలో భాగస్వామ్యం, అనుభవపూర్వక అభ్యసనం, ఫలితాధారిత మదింపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఇందులో పాల్గొన్న భౌతికశాస్త్ర అధ్యాపకులు, తమ ప్రతిస్పందనలో, ఈ కార్యక్రమాన్ని ఎంతగానో ప్రశంసించారు. ప్రస్తుత విద్యా వాతావరణంలో భౌతికశాస్త్ర విద్యను మెరుగుపరచడానికి ఉన్నత భావనల పరిచయం, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న బోధనా పద్ధతులు అత్యవసరం అని వారు పేర్కొన్నారు. ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యేక వేదికను అదించినందుకు వారు గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేశారు.

# నేడు శుక్రవారం పోచాపూర్,లింగాల గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా జూన్ 04(మీడియా టుడే)** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో బిట్టుపల్లి, బంధాల, పోచాపూర్, నర్సాపూర్ పిఎల్,బోల్లెపల్లి గ్రామాల ప్రజలకు శుక్రవారం ఉదయం 9:00 గంటలకు,లింగాల గ్రామంలోని గ్రామపంచాయతీలో ఒడ్డుగూడెం,అల్లిగూడెం,లింగాల, బోటి లింగాల,లవ్వల గ్రామాల ప్రజలకు 10:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో తాడ్వాయి మండలంలోని పోచపూర్, లింగాల గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# కూనంనేనికి బీజేపీని విమర్శించే స్థాయి లేదు

### బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి - పొత్తు లేకుండా గెలిచే సత్తా కూనంనేనికి ఉందా ?

### కమ్యూనిస్టు రాష్ట్రాలు కనుమరుగై బిజెపి జెండాలు ఎగిరాయి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 04(మీడియా టుడే):** కమ్యూనిస్టులకు ప్రజలు రాజకీయ సన్యాసం ఎప్పుడో ఇచ్చారని ఇంకా కొత్తగా నువ్వు తీసుకునే సన్యాసం ఏమిటని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గురువారం మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లిలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అనుసరిస్తున్న విధానాలు మాట్లాడుతున్న విషయాలపై ఆయన మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక్క ఎమ్మెల్యే గెలిచిన తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టులకు రాజకీయ సన్యాసం ప్రజలు ఎప్పుడో ఇచ్చారని ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రెండు సార్లు బూర్జువా పార్టీల అండతో ఎమ్మెల్యే అయిన సాంబశివరావుకు భారతీయ జనతా పార్టీ గురించి మాట్లాడే స్థాయి లేదని తీవ్రంగా విమర్శించారు. బిజెపిని సవాల్ చేసిన నాయకులు, పార్టీలు మట్టి కరిచిపోయాయని వ్యాఖ్యానించారు. అంతేగాక కమ్యూనిస్టుల ఆధీనంలో కొనసాగిన రాష్ట్రాలు కనుమరుగై బిజెపి కాషాయ జెండాలు రెపరెపలాడుతున్నాయి అన్నారు. మొదటిసారి కొత్తగూడెం నియోజకవర్గంలో మహా కూటమి మద్దతుతో కేవలం 1500 ఓట్ల మెజారిటీతో కూనంనేని గెలిచారని, అనంతరం 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఐదో స్థానానికి పడిపోయారని అదే కమ్యూనిస్టులు బలమని ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో, కమ్యూనిస్టు పార్టీ నైతికతను పక్కనపెట్టి ఓటుకు వెయ్యి నుంచి 1500 ఇచ్చి విజయం సాధించారని విమర్శించారు. ఎమ్మెల్యే కూనంనేనికి ధైర్యం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి చేయాలని, అదే భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు పోటీ చేస్తారని ఆయనపై గెలవగలరా అని ప్రశ్నించారు. జలగం వెంకట్రావు బిజెపి అభ్యర్థిగా ఓడిపోతే తాము రాజకీయ సన్యాసం చేస్తామని సవాల్ విసిరారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ఎన్నికల్లో కాంగ్రెస్ పై విమర్శలు చేస్తూ ప్రచారం చేసి మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మేయర్ పదవిని దక్కించుకున్న సిపిఐ పార్టీ




నేతలు నియోజకవర్గంలో శాంతిభద్రత మంటగలుపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గత ఎమ్మెల్యేల హయాంలో కోట్లాది రూపాయలు కేటాయించారని, తిరిగి భగీరథ పైప్లైన్ కోసం ప్రభుత్వం రోడ్లు తవ్వుతూ ఆగమాగం చేస్తున్నారని ఆరోపించారు. కొత్త లైన్ లంటూ కమిషన్ కోసమే పనులు చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్పొరేటర్లకు ఎటువంటి గౌరవం లేదని, చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు సైతం ఎమ్మెల్యేనే చూసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ పట్టుమని పది ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేసే స్థాయిలేని కమ్యూనిస్టు పార్టీ బిజెపిని విమర్శించడమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, పైడిపాటి రవీందర్, బిజెపి మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్, జిల్లా కార్యదర్శి తుంపూరి శివ గారు సీనియర్ నాయకులు గుములాపురం సత్యనారాయణ, మీడియా కన్వీనర్ రామారావు జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో లిక్విడ్ గంజాయి (హాషీష్ ఆయిల్) పట్టివేత

### ఇద్దరు నిందితుల అరెస్ట్




**ములుగు జిల్లా ఏటూరునాగారంమండలం జూన్04( మీడియా టుడే)** ఏటూరునాగారం పోలీసుల పరిధిలో భారీగా లిక్విడ్ గంజాయి (హాషీష్ ఆయిల్) పట్టుబడినట్లు ఏటూరునాగారం పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 6,25,000 విలువైన హాషీష్ ఆయిల్, బైక్ మరియు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటన వివరాలుఏటూరు నాగారం సీఐ ఎ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్ఐ బి. మహేష్, పీసీలు హరీష్, చంద్ర మోహన్, సదానందం, సుధాకర్ మరియు కె. మహేందర్ లతో కూడిన పోలీసు బృందం స్టేషన్ పరిధిలోని జీడివాగు వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒక నల్లరంగు బజాజ్ ప్లాటినా మోటార్ సైకిల్ (నెంబరు: ఞా04ఖీజు7941) పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ఇద్దరిని ఆపి విచారించారు. సదరు వ్యక్తులు ముండకుంట గ్రామం నుండి మహారాష్ట్రలోని సిరోంచ వైపు లిక్విడ్ గంజాయిని (హాషీష్ ఆయిల్) విక్రయించేందుకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితుల వివరాలుఅరెస్టయిన నిందితుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:నల్లగట్ల సురేంద్ర కుమార్ (30): తండ్రి సదయ్య, స్వగ్రామం మల్లెలమడుగు (ముండకుంట), ఆశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. (ప్రస్తుతం రామనగుట్ట, రాపర్తి నగర్, ఖమ్మం నివాసి). బండ సాయి (28): తండ్రి శీను, స్వగ్రామం మల్లెలమడుగు (ముండకుంట), ఆశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పోలీసుల ప్రాథమిక విచారణలో తాము ఈ హాషీష్ ఆయిల్‌ను ఒడిశా రాష్ట్రంలోని కుముదమానూరు సమీపంలో నివసించే రాజు నాయక్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తుఫిర్యాదుదారుడు మరియు ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు పంచనామా నిర్వహించి క్రింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు:హాషీష్ ఆయిల్ (లిక్విడ్ గంజాయి): 526 గ్రాములు (ఒక ప్యాకెట్) - దీని సుమారు విలువ రూ. 6,25,000/- (మార్కెట్లో కేజీ విలువ సుమారు రూ. 12,25,000/-)మోటార్ సైకిల్: బజాజ్ ప్లాటినా (నం. ఞా04ఖీజు7941)మొబైల్ ఫోన్లు: ఒక వివో 19 మరియు ఒక శాంసంగ్ ూ23 ఖీజు మొబైల్ ఫోన్. ఈ కేసులో నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వివరించారు

## హరీష్ రావుకు వినూత్నంగా ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీ తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్

**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 4 :** మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీతో తెల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్ వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 3వ తేదీన తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు పూల బొకేలు, శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్నంగా



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని ఏఐ హోలాగ్రామ్ టెక్నాలజీతో వీడియో తయారుచేసి శుభాకాంక్షలు తెలియజేసినట్టు తెల్లాపూర్ టిఆర్ఎస్ నాయకులు బాలగౌని సాయిచరణ్ గౌడ్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన హరీష్ రావుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు. ఏఐ హోలోగ్రామ్ టెక్నాలజీతో తయారైన వీడియో ప్రజలను, టిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే జూన్ 4 :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ..ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరకాలం ప్రజా సేవలో ఉండాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శులకు కు సన్మానం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు.



**భైంసా జూన్ 04 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** భైంసా మండలం దేగాం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన భోజన్న కుంటాల మండలం అందకూర్ గ్రామానికి బదిలపై వెళ్ళారు, వారి స్థానంలో కుబీర్ మండలం కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహించిన విజయ్ దేగాం గ్రామానికి బదిలపై వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు తో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ కలసి విజయ్ తో పాటు భోజన్న కు సన్మానం చేశారు.

## లక్నవరం సరస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా గోవిందరావుపేట జూన్ 04 ( మీడియా టుడే)**



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సును గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్నవరం సరస్సు పరిసర ప్రాంతాలను,ఉయ్యాల వంతెన,పర్యాటకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు,త్రాగునీరు, మరుగుదొడ్లు,పరిశుభ్రత,బోటింగ్ భద్రతా వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## వడదెబ్బకు గురై యువకుడు మృతి

### కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి


**మిర్యాలగూడ జూన్ 4 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణ 40వ వార్డు శాంతినగర్‌కు చెందిన రాపోల్ పుల్లారావు (47), తండ్రి సత్యనారాయణ గత మూడు రోజులుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురై అకాల మరణం చెందారు. మృతుడు పుల్లారావు గత 17 సంవత్సరాలుగా శాంతినగర్‌లోనే అద్దె ఇంట్లో ఉంటూ గుమాస్తాగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నారు. పుల్లారావు మరణంతో భార్య రజిత, ఇద్దరు చిన్న పిల్లలు దిక్కుతోచని స్థితిలో అనాథలుగా మిగిలిపోయారు. కుటుంబ పెద్దను కోల్పోయి పూట గడవడం కూడా కష్టంగా మారింది. వార్డు ప్రజల విజ్ఞప్తిగా పుల్లారావుది అత్యంత నిరుపేద కుటుంబం. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి మృతుని భార్య రజిత పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ ఉపాధి కల్పించాలని 40వ వార్డు ప్రజలు, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# గ్రామ సభలో ఆయా శాఖల అధికారులు సూచించిన సలహాలు పాటించాలి

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.



**మునగాల జూన్ 4 (మీడియా టుడే)–:**
మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో. 99 రోజుల పాటు జరుగుతున్న. ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో బాగంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆకుపాముల పశువైద్య అదికారి హరిత ప్రత్యేక అధికారి గా వ్యవహరించారు. ముందుగా తెలంగాణా జాతీయ గీతం ఆలపించారు .తదుపరి వివిధ శాఖల అధికారులు. రాబోయే రోజుల్లో. వచ్చే సీజనల్ వ్యాధులు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం. ప్రభుత్వ వైద్యం. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రత జల సంరక్షణ మొక్కల పెంపకం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు బీమా రక్షణ కలిగి ఉండాలని .పంట మార్పిడి . స్వల్పకాలిక వరి రకాలు పంటల వైవిధ్యీకరణ కు సంబంధించిన అంశాలను. గ్రామ ప్రజలకు రైతులకు మహిళలకు అవగాహన కల్పించారు. తదుపరి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల పాటు జరిగే. పల్లె ప్రగతి– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం. నూతనంగా గెలిచిన సర్పంచ్లకు ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ఇలా ప్రత్యేక గ్రామసభల ద్వారా అన్ని శాఖల అధికారులను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే వివిధ అంశాలను ప్రజలకు వివరించడం ద్వారా వారికి మంచి అవగాహన కలుగుతుందని. అందుకే గ్రామ ప్రజలు ఇలాంటి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని. తద్వారా అధికారులు సూచించే సలహాలు సూచనలను పాటించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో. గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ మండల వ్యవసాయ శాఖ అధికారి బుంగ రాజు వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా పచ్చిపాల అశ్విని రేవూరి కళ్యాణి బాబు మీసాల బిక్షం పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ. విద్యుత్తు. వైద్యాధికారి . పోలీస్ శాఖ.తపాల శాఖ . పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంగన్వాడి . వీబీకే తదితర శాఖల అధికారులు మహిళలు రైతులు యువత తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేయాలి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**మహిళా నాయకులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 04(మీడియా టుడే):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళలే పార్టీకి వెన్నెముక అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా సమావేశంలో ఆయన పాల్గొని మహిళా నాయకులకు దిశానిర్దేశం చేశారు.అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, విద్య, వైద్యం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.మహిళలు రాజకీయాల్లోనే కాదు, ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ముందుండాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మహిళా నాయకులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించి అధికారులకు తెలియజేయాలని కోరారు.అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా మహిళా నాయకులు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం జరిగితే వాస్తవాలను ప్రజలకు వివరించాలని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను యువతకు తెలియజేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.సమావేశం అనంతరం మహిళా నాయకులతో ప్రత్యేకంగా చర్చించిన ఎమ్మెల్యే, మండలాల వారీగా పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు

**రైతులకు అండగా జిల్లా పోలీసు యంత్రాంగం**

**- రుణాలు, సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, పంటల కొనుగోలు పేరుతో మోసం చేసే దళారులపై కేసులు నమోదు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్04**
జిల్లాలో అమాయక రైతులను లక్ష్యంగా చేసుకుని రుణాలు ఇప్పిస్తామని, ప్రభుత్వ సబ్సిడీలు మంజూరు చేయిస్తామని, తక్కువ ధరలకు వ్యవసాయ పరికరాలు అందిస్తామని, పంటలను అధిక ధరలకు కొనుగోలు చేస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుం టున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రైతుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు గత ఏడాది కాలంలో రైతులను మోసం చేసిన దళారులు, కేటుగాళ్లపై మొత్తం 25 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం రైతుల ను మోసం చేసే దళారుల పై ప్రత్యేక తనిఖీలు చేపట్టి నెల రోజులలో 20 కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. రైతుల కష్టార్జిత డబ్బును మోసపూరిత పద్ధతుల్లో దోచుకునే వారి పట్ల ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ రుణాలు ఇప్పిస్తామని, ప్రభుత్వ పథకాల లబ్ధి కల్పిస్తామని, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు తక్కువ ధరకే అందిస్తామని, పంటలకు అధిక ధరలు ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పథకాల పేరుతో ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు లేదా ఇతర సంస్థల పేర్లతో డబ్బులు డిమాండ్ చేసినట్లయితే పూర్తిస్థాయిలో ధృవీకరించుకున్న తర్వాతే స్పందించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా రైతులతో పాటు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదిం చవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, మోసాలకు పాల్పడే వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల ఆర్థిక భద్రతకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# గద్వాల జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**-కోచింగ్ సెంటర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**జోగులాంబ గద్వాల్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకి వినతిపత్రం**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**
జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు,కోచింగ్ సెంటర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ పీవైఎల్ నాయకులు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాలలు కోచింగ్ సెంటర్లు సంబంధిత శాఖల నుండి గుర్తింపు అనుమతులు పొందకుండా నిర్వహిం చబడు తున్నాయని అన్నారు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న ఇటువంటి విద్యాసంస్థల వల్ల విద్యార్థులు,తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని పాఠశాలలు కోచింగ్ సెంటర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందిన గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు, కోచింగ్ సెంటర్ల జాబితాను ప్రజలకు వెల్లడించాలని కోరారు. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలింపాషా, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామనపల్లి రంగస్వామి, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు బిరిల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ధనూరులో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 4 :**
ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్ధనూరు గ్రామంలో గల సిద్ధార్థ కాలనీలో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం ఉదయం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కుమార్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ కృష్ణవేణి, ఏఈ ఫైజన్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీతలకు సన్మానం


**రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవా అవార్డు గ్రహీత**

**హుజురాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ కు సన్మానం.**

**కానిస్టేబుల్ హెచ్ సి.మల్లయ్య, ఏఎస్ఐ బి.సంపత్.**






**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 04 :**
రాష్ట్రస్థాయి ఉత్తమ పోలీసు సేవ అవార్డు గ్రహీతలు హుజురాబాద్ టౌన్ సిఐ టీ. కరుణాకర్, కానిస్టేబుల్ హెచ్ సి.మల్లయ్య, ఇటీవల బదిలీ పై వచ్చిన ఏఎస్ఐ బి.సంపత్ లను టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా హుజురాబాద్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, బీసీ ముద్దు బిడ్డ టీ.కరుణాకర్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవ పోలీసు అవార్డును అందుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ హుజురాబాద్ కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలో రెపరెపలాడించిన వారి సేవలను కొనియాడినారు. ముఖ్యంగా సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సముచితమైనటు వంటి న్యాయముజరుగునట్లు చూడవలసిన గురుతరమైన టువంటి బాధ్యత వారిపై ఉందని ఈ సందర్భంగా గుర్తుచేసినారు. అదేవిధంగా తమ విధిని చట్ట ప్రకారము నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల ఆధారాభిమానాన్ని చూరగొనే విధంగా ఇంకా రెట్టింపు సేవలను సమాజములోని అన్ని వర్గాల ప్రజలకుఅందించి జాతీయస్థాయిలో ఒక ఉత్తమ పోలీస్ ఆఫీసర్గా ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించినారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, శాలపల్లి ఇందిరానగర్ సర్పంచ్ కోడిగుడి ప్రవీణ్, హుజురాబాద్ మండలకాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధా, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు రామ్ సారయ్య, తునికి సమ్మయ్య, ప్రతాప నాగరాజు, మంచి కట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 4 :**
పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల హుడా కమాన్ నుండి రేడియం రోడ్డు వరకు గల ప్రధాన రహదారి మీడియన్, పాత్ వే కోసం 87 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, శ్రీకాంత్, ఉమేష్, రవీందర్ రెడ్డి, నాగరాజు, బల్దియా ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కేకే కమిటీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జన సమితి నాయకులు**



**వరంగల్ జిల్లా బ్యూరో, జూన్ 4,మీడియా టుడే.**
తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ప్రముఖ ఉద్యమ నాయకుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సభ్యునిగా ఉన్నారు. ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు గురువారం హైదరాబాద్ సచివాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ తరపున నర్సంపేటకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్మార్గం పాల్గొన్నారు.సమావేశంలో ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన ఉద్యమకారులకు ప్రభుత్వం మరింత గుర్తింపు, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులు తెలంగాణ ఉద్యమకారులకు మేలు చేసే విధంగా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం తో ఎమ్మెల్యే అల్లంపల్లి పర్యటన

**అల్లంపల్లి ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాది వెడ్మ బొజ్జు పటేల్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్04**
కడెం మండలం అల్లంపల్లి పర్యటన లో బాగంగా గురువారం ద్విచక్ర వాహనం తో ఖానాపూర్ ఎమ్మెల్యే,నిర్మల్ డిసిసి అధ్యక్షులు,వెడ్మ బొజ్జు పటేల్ చేరుకున్నరు. ఈ సందర్భంగా అల్లంపల్లి గ్రామపంచాయతీ లో నెలాకొన్న సమస్యల పై ప్రజలతో చర్చించారు,అల్లంపల్లి ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాది అని వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఈచ్చారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి,బోర్వెల్స్ డ్రిల్లింగ్ కి ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని ఫారెస్ట్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు,గ్రామ పంచాయతీ వర్కర్స్ కి శానిటేషన్ కిట్స్ పంపిణీ చేశారు. మరియు బాబనాయక్ తండా లో వివో,అంగన్వాడీ,మరియు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.గ్రామాల్లో తిరుగుతూ రోడ్స్ , డ్రైనేజీ ల నిర్మాణానికి అధికారులను ఆదేశించారు,ప్రారంభించి అటవీ శాఖ ఇబ్బందుల వల్ల నిలిపేసిన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. చాలా కాలంగా ఉన్న అల్లంపల్లి రోడ్డు సమస్య పరిష్కారానికి పూర్తి స్థాయి నివేదికతో రేపు నిర్మల్ జిల్లా కలెక్టర్ గారితో సమావేశం ఏర్పాటు చేయాలని భవేష్ మిశ్రాతో చరవాణిలో మాట్లాడారు,రేపు గ్రామస్తులు నాయకులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశానికి రావాలని గ్రామస్తుల వద్ద ఉన్న పాత పట్టాలు,తీసుకొని రావాలని గ్రామ పెద్దలకు సూచించారు.ఆలంపల్లి రోడ్డు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సుదూర ప్రాంతాల నుండి ఎమ్మార్వో ,ఎంపీడీఓ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో వారి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రానున్న వర్ష కాలంలో గాలి,వాన,పిడుగుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఏఈ,సర్పంచ్ లు ,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఆరుగురు అరెస్ట్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 4 :**



ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఆరుగురికి కోర్టులో హాజరు పరచగా ఐదు గురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 50000/- రూపాయల జరిమానా అదేవిధంగా ఒకరికి 1 నాలుగు రోజుల 4 సాధారణ జైలు శిక్ష జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు అదేవిధంగా జైలుశిక్షలు కూడా పెంచడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ వాహనాల యొక్క ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని అన్నారు.

# ఇది కేవలం సన్మానం కాదు మీ తదుపరి విజయానికి మా ఆత్మీయ ప్రోత్సాహం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 4 మీడియా టుడే వినోద్**
భద్రాద్రి గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థుల ఫోరం కొత్తగూడెం అధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం ఏజెన్సీ గిరిజన పట్టభద్రుల సంక్షేమార్థం 2000 సంవత్సరంలో భద్రాచలం ఐటీడీఏ సంస్థ నెలకొల్పిన గిరిజన విద్యా కళాశాల పూర్వ విద్యార్థులు దాదాపు అందరూ సెటిల్ అయ్యారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో స్కూల్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న తారాచంద్, మోహన్ రావు, శంకర్, నరేష్ బాబు, నరసింహారావు, శ్రీనివాస్ కబీర్దాస్, నరేంద్రబాబు, మోహన్ లు ఒక ఫోరంగా ఏర్పడి, కొత్తగూడెం స్థాయిలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎండి.జైనాబ్ 556/600 పాత కొత్తగూడెం, ఎం.ప్రత్యూష 545/600 ఆనందఖని, పి. శ్రీలేఖ 537/600 ఆనంద ఖని విద్యార్థినులను మరియు వారి తల్లిదండ్రులను కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, డిటి అంజద్ పాషా, శంకర్ రావు పూర్వ ప్రిన్సిపాల్ గిరిజన బిఈడి కళాశాల డాక్టర్ ప్రభుదయాల్ ఆధ్వర్యంలో నేడు 3.6.2026న ఘనంగా సన్మానించారు. నగదు పురస్కారంతో పాటు, ఫైల్స్, రాత పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందించి, ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డిటి లు అంజద్ పాషా, శంకర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అనేక విద్యార్థులకు ప్రేరణగ నిలిచే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రెట్టింపు ఉత్సాహంతో మిమ్ములను విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పూర్వ రాష్ట్ర పరిధిలో గల అన్ని ఐటిడిఏ ప్రాంతాల్లో పనిచేస్తున్న శిష్యులకు ఇదే తరహాలో విద్యార్థులను ప్రోత్సహించేలా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించేలా ప్రోత్సాహిస్తునట్లు పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభుదయాల్ వెల్లడించారు.ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించడం పట్ల పలువురు గిరిజన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ మిత్రబృందం పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ

**వరంగల్ జిల్లా బ్యూరో, జూన్ 4, మీడియా టుడే.**
మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చేపట్టిన "స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్య పరీక్షలు" కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఖానాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపికైంది. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘాల సభ్యులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్, మెటర్నల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి మహిళ ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి అవసరమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మహిళా సంఘాల వీవో గ్రూపుల ద్వారా సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అవసరమైన మందులు మరియు వైద్య సేవలు అందజేస్తామని వివరించారు.డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులందరూ తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సీబీపీ), రీనల్ ఫంక్షన్ టెస్ట్ (ఆర్ఎఫ్‌టీ), లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్ఎఫ్‌టీ),



థైరాయిడ్ పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా కూడా మహిళలకు వివిధ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రక్త పరీక్షల ఫలితాలు వచ్చిన అనంతరం అవసరమైన చికిత్సలు, మందులు పొందాలని సూచించారు. అనంతరం మహిళలకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు సీబీపీ, ఆర్ఎఫ్‌టీ, ఎల్ఎఫ్‌టీ, థైరాయిడ్ తదితర రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, మహిళా సంఘాల సభ్యులు, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్లు చిన్ని, హేమలత, సబిత, వైద్య సిబ్బంది పరోషిని, రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్, మోక్ష మేరీ, జ్యోతి, ఆశా సబిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే వార్డుల సమగ్ర అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూన్04**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" ద్వారానే పట్టణాల్లోని ప్రతీ వార్డు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం పట్టణంలోని 45వ వార్డు భుక్తాపూర్ కాలనీలో నిర్వహించిన వార్డు సభకు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, పారిశుధ్య సమస్యలను త్వరితగతిన గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన ప్రణాళికలతో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వార్డు ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు ప్రగతి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం వేసవి శిక్షణ శిభిరం స్విమ్మింగ్ పోటీలలో రెండవ బహుమతి పొందిన మునిసిపల్ చైర్ పర్సన్ దంపతుల కుమార్తె బండారి అమితకు కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వార్డ్ ప్రత్యేక అధికారి నిహారిక, వివిధ శాఖల జిల్లా అధికారులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ వినాశకర విధానాలతోనే ప్రజలపై భారాలు

**నామమాత్రపు పంటల మద్దతు ధర పెంపు సిగ్గుచేటు**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎంసిపిఐ(యూ) శ్రేణుల ఆందోళన**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్4.మీడియా టుడే.**
మోడీ అనుసరిస్తున్న వినాశకర విధానాలతో నిరుద్యోగం , నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు .ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎంసిపిఐ (యు) శ్రేణులు ఆందోళన చేపట్టి ఆర్డీవో ఉమారాణి కి మెమొరండం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎం డి రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన నిరసనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన మూడు దఫాల్లో అదే స్థాయిలో నిత్యవసర వస్తువుల ధరలను మూడంతలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని , ఇదే క్రమంలో అమెరికా ట్రంప్ విధానాలకు మోకరిల్లి యుద్ధాలను ప్రేరేపిస్తూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు పెరుగుదలకు కారణమయ్యారని దాంతో పేదలు కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితికి నెట్టి వేయబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ ఆచరణలో మాత్రం ప్రభుత్వ రంగ




సంస్థలన్నింటిని మూసివేస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చివేసి దోపిడిని విస్తృతం చేశారని ఆరోపించారు. దేశానికి వెన్నెముకైనా రైతుల వ్యవసాయాన్ని దివాళ తీయించేందుకు ఉత్పత్తి ఖర్చులను పెంచి కనీస పంటల మద్దతు ధరల చట్టం చేయకుండా నామ మాత్రపు పెంపుతో ప్రచార ఆర్భాటం చేస్తుందన్నారు.ఇప్పటికైనా దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా రూపకల్పన చేసి చిత్తశుద్ధి ప్రదర్శించాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం,డివిజన్ నాయకులు దామ సాంబయ్య మార్త నాగరాజు, మార్త సుధ, గణిపాక బిందు, కల్లేపల్లి రాకేష్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, జూన్ 5, 2026

# రైతు భరోసా కనుమరుగైనది

**-ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందించాలి**

**-బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి జీవన్ రెడ్డి**



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కనుమరుగు చేసిందని, పంట రుణాలకు సంబంధించి తగు కార్యచరణ లేదని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం అందించాలని మాజీ మంత్రి...బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కనీసం ఖరీఫ్ సీజన్లో అయిన రైతు భరోసా కల్పించాలని...వరికి ప్రత్యామ్నాయంగా రైతులు పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని మంత్రి సలహా ఇచ్చారు కాని వీటికి ఏ విధమైన ప్రోత్సాహం ప్రభుత్వం కల్పించబోతున్నదో చెప్పలేదని అన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు ఆయన పామాయిల్ పెట్టుకుంటే అతనికి కోతుల బెడద లేకపోవచ్చు కానీ ఎక్కడైనా ఆరుతడి పంటలకు కోతుల బెడద ఉందని... జిల్లాకు ఒకటి కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50శాతం రాయితీతో ఇవ్వాలని, రైతులకు విత్తనాలు 50శాతం రాయితీతో ఇవ్వాలని, జనము జీలుగు విత్తనాలు ఉచితంగా ఇచ్చిన తప్పులేదని....గత సంవత్సరం కిలో 40 రూపాయలు ఉంటే ఇప్పుడు 80 రూపాయలు అయిందని అసలు ఈ విషయం ముఖ్యమంత్రికి, వ్యవసాయ శాఖ మంత్రికి తెలుసా అని ప్రశ్నించారు. రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఆప్ బ్లాక్ చేసి ఉంది ఆప్ ను బ్లాక్ తీసేసి గతంలో ఏ విధంగా అందుబాటులో ఉండెనో ఆ విధంగా అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు తాటిపర్తి సికె రెడ్డి, గోపి రాజారెడ్డి, బర్కం మల్లేష్, కొయ్యడి మహిపాల్, ఉదయశ్రీ, తురగ శ్రీధర్ రెడ్డి, రాకేష్, గుమ్మడి సంతోష్, బత్తిని భూమయ్య, బత్తిని నాగరాజు, వల్లకొండ మహేష్, పొన్నం శ్రీకాంత్, హరీష్ రావు, రాజేందర్ గౌడ్, మండ రాకేష్, రవి, సాయి, శ్రీరాముల సత్యనారాయణ, కన్నాక మహేందర్, కలీల్, జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

## పిఎం....ఎంపి చిత్రపటాలకు పాలాభిషేకం



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాయికల్ మండలం తాట్లావాయి శివాజీ విగ్రహం వద్ద బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ, ఎంపి అరవింద్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కొత్త జాతీయ రహదారులు ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల ఎన్ హెచ్ 63, జగిత్యాల-కరీంనగర్ ఎన్ హెచ్ 563 సెక్షన్ల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలపడంతో వారికి కృతజ్ఞతలతో పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు ముత్యం రెడ్డి, ఎస్టి మోర్చ నాయకులు తిరుపతి నాయక్, సర్పంచులు పడాల తిరుపతి, వాకిటి గంగారెడ్డి, నాయకులు శేఖర్, తిరుపతి, రవికిరణ్, భూమయ్య, తిరుపతి, తిరుమల్, గంగారెడ్డి, నర్సయ్య, గంగాధర్ నాయక్, సుమన్, పరశురామ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి




**ములుగు జూన్04(మీడియా టుడే)**
ములుగు జిల్లాలో జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఠాకూర్ ఈశ్వర్ సింగ్, ములుగు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బి. సత్యనారాయణ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖల పరిధిలో విధులను నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు

**- బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన ఎస్పీ.**

**అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై కీలక ఆదేశాలు.**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 04(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులు, క్రైమ్ ఫైల్స్‌ను తనిఖీ చేసి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చిన బాధితుల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పని చేయాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి, డిజిటల్ విధానాలను వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌కు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను కూడా అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్సై శివరామకృష్ణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ**

**కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 04**
గ్రామ ప్రగతి, అభివృద్ధి పై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారులు సూచించిన విషయాలను ప్రజలు పాటించాలని కలెక్టర్ అన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ - 2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ వార్డులో చెత్తను వేరు చేసి కంపోస్ట్ షెడ్ కు తరలించే బాధ్యత ప్రతీ వార్డు సభ్యులు తీసుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని కలెకర్ పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పంటల వైవిధ్యంపై రైతులు వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని , ఎల్నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పత్తి, తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ సాగు చేయడానికి మొక్కలకు, డ్రిప్ కు సబ్సిడీ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అంతర పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంటుందని



అన్నారు. వరిలో సన్న వడ్లను సాగు చేస్తే బోనస్ అందించడం జరుగుతుందని, సన్న వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. అరైవ్ - అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య నియంత్రించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ప్రతీ నెల రోడ్డు భద్రత సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అవసరమయ్యే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ఈ ఈ నెల 25 వ తేదీ నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు పర్యావరణ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. కంపోస్ట్ షెడ్‌ను పూర్తిగా వినియోగంలోకి తీసుకువచ్చి చెత్తను తప్పనిసరిగా నాలుగు విభాగాలుగా వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి కుమారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, జిల్లా వైద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ స్వాతి, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ




**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాయికల్ పట్టణంలోని అంగడిబజార్ లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగలో భాగంగా గురువారం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ పునుగోటి పవన్ రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ మాధవి మరిపెల్లి, జిల్లా ఇంఛార్జ్ చెర్లపల్లి అమర్‌దీప్ గౌడ్, నాయకులు నీలగిరి రాజేందర్, నందు నాయక్, ముహమ్మద్ ఇంతియాజ్, కొల్లూరి వేణు, పురుషోత్తం రావు, శ్రీకర్, వొద్దినేని వెంకటేష్, రిజ్వాన్, సుజాత, యుగేందర్, రమేష్, రవీందర్ నాయక్, రవి, మ్యాక మారుతి, వంశీ, నరేందర్, సోమయ్య, రవి ప్రసాద్, ప్రదీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాయికల్ పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్విరాన్మెంట్ నీటి వాయువు కాలుష్యం వాటి పరిణామాలు...నియంత్రణ గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తదుపరి పోటీలో పాల్గొన్న విద్యార్థులకు డిక్షనరీలు, పరీక్ష సామాగ్రి బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్ర అధికారి భూమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, ఎఫ్ఎస్ఓ రత్నమ్మ, శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, రత్నాకర్, సంధ్య, కవిత, విజయ, ఇలియాజ్, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే

శుక్రవారం, జూన్ 5, 2026

# విధుల బహిష్కరణలో న్యాయవాదులు

## అనంతపురం గుట్టలు వద్దు గద్వాల పట్టణమే హద్దు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**

జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి అనంతపురం గుట్టల వద్ద ఎంపిక చేసిన స్థలాన్ని వ్యతిరేకిస్తూ గద్వాల న్యాయవాదులు గురువారం నుంచి నిరవధిక విధుల బహిష్కరణకు శ్రీకారం చుట్టారు. గద్వాల బార్ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయాన్ని లిఖితపూర్వకంగా న్యాయమూర్తులకు తెలియజేసిన అనంతరం, న్యాయవాదులు కోర్టు ప్రధాన గేటు వద్దకు చేరుకుని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. సుధాకర్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా జిల్లా కేంద్రానికి సమీపంలోనే జిల్లా కోర్టు సముదాయం కోసం అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ విజ్ఞప్తులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం గుట్టల వద్దే కోర్టు సముదాయానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఉద్యమాన్ని రెండో దశకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల మద్దతుతో జిల్లా కేంద్రానికి సమీపంలో అనువైన స్థలాన్ని సాధించుకుంటామనే విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు.జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే భవిష్యత్ అవసరాలు, రవాణా సౌకర్యం, భద్రత, ప్రజల అందుబాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సరైన స్థలాన్ని ఎంపిక చేయాలన్నదే తమ డిమాండ్ అని ఇతర న్యాయవాదులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5

## ట్యాంక్ బండ్ పై మానవహారం - సేవ్ హైదరాబాద్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 4:**




పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం (World Environment Day) జరుపుకుంటారు.హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా "వాతావరణ మార్పులపై చర్యలు" అనే అంశంపై "సేవ్ హైదరాబాద్" "మానవహారం" నిర్వహిస్తుంది.ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం,గ్లోబల్ వార్మింగ్,అడవుల పెంపకం,జీవవైవిధ్య సంరక్షణ మరియు పర్యావరణాన్ని నాశనం చేసే అంశాలపై ప్రపంచవ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.తేదీ 5.6.2026 న శుక్రవారం ఉదయం 11 గంటలకు ట్యాంక్ బండ్ పైన పోతులూరి వీరబ్రహ్మం గారి విగ్రహం దగ్గర హైదరాబాద్.

## గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం

**మంథని, జూన్ 04 (మీడియా టుడే):**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్యక్షతనా గురువారం గ్రామ సభ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రజలందరికీ పారిశుద్ధ్యం గురించి , పొడిసెత్త తడిసెత్తా వేరువేరుగా చేసే విధానం గురించి, విద్యుత్తుఅవసరాల గురించి,ఆరోగ్యం గురించి పాటించవలసిన నియమాలను,వ్యవసాయ ప్యాడి విత్తన రకాల గురించి, ఎరువులు, రసాయన మందులు తగ్గించి వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపిడఓ కే శ్రీజ రెడ్డి, ఎంపిఓ షబ్బీర్ భాషా, రెవెన్యూ డిటీ ఎలక్షన్ రాంబాబు, ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి, అగ్రికల్చర్ ఏవో నవ్య, ఏఈఓ మురళి, ఉపసర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, పల్లె హర్షణ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ షేరీకర్

**నారాయణఖేడ్, జూన్ 4:**



బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి, అలాగే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అరుణ్‌రాజ్ షేరీకర్ రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేశానని, తన పనితీరును గుర్తించి వివిధ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు తనకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.వ్యక్తిగత, అనివార్య కారణాల వల్ల భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అరుణ్‌రాజ్ షేరీకర్ పేర్కొన్నారు. కాగా ఆయన భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

# హత్నూర పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## రికార్డుల అప్‌డేట్, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచన



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే,బ్యూరో జూన్ 4.**

సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల పట్ల మర్యాద, నేరాల నియంత్రణలో అప్రమత్తతకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు సిబ్బందికి సూచించారు.తనిఖీ ప్రారంభంలో పోలీస్ స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్స్, కార్యాలయ గదులను పరిశీలించిన ఎస్పీ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం సిబ్బందిలో సానుకూల భావనను పెంచడమే కాకుండా విధి నిర్వహణలో ఉత్సాహాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సిబ్బంది తమ పని ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.అనంతరం స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించిన ఎస్పీ, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల పురోగతిపై ఆరా తీశారు. కేసుల దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసులో వాస్తవాలను వెలికితీసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.నేరాల నియంత్రణలో భాగంగా తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలపై నిఘా మరింత పెంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి సిబ్బందికి తమ పరిధిలోని అనుమానితుల వివరాలు పూర్తిగా తెలిసి ఉండాలని సూచించారు.పగలు, రాత్రి బీట్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ గ్రామాలు, కాలనీలు, ప్రజా ప్రదేశాల్లో తనిఖీలు చేయాలని తెలిపారు. బీట్ అధికారుల నివేదికలు, సందర్శన వివరాలు, నేరస్తుల సమాచారం వంటి అంశాలను ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా మార్చాలని పేర్కొన్నారు.ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌వోకు ఆదేశించారు. ఫోన్ కాల్స్, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సభలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజా సమావేశాల ద్వారా సైబర్ భద్రతపై ప్రచారం చేపట్టాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాదాల నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వస్తారని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందడమే పోలీసింగ్‌లో ప్రధాన లక్ష్యమని తెలిపారు.పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని పేర్కొన్న ఎస్పీ, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగ లమని చెప్పారు. విధి నిర్వహణలో లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లా పోలీసు శాఖ సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్న ఎస్పీ, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హత్నూర పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా ఎస్‌హెచ్‌వో శ్రీధర్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ సూచనల మేరకు స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరుస్తామని వారు తెలిపారు.

# గ్రామ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు పలికిన ఎర్రవల్లి గ్రామస్తులు

**మర్కుక్ జూన్ 4 (మీడియా టుడే)**



మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ కార్యదర్శిగా పనిచేసిన వికాస్ రెడ్డి కి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వికాస్ రెడ్డి మాట్లాడుతూ నేను ఈ గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నాడు. ఎర్రవల్లి గ్రామం ఒక ప్రత్యేక గ్రామమని అన్నారు. ఈ గ్రామంలో అన్ని పార్టీల వారు గ్రామ అభివృద్ధి కోసం సహకరించడం నాకు చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా అభివృద్ధిలో పాల్పంచుకోవడం ఇక్కడి గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం అన్నారు. గ్రామస్తులు చూపిన ప్రేమ అనురాగాలు నేను ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వికాస్ రెడ్డి కార్యదర్శిగా మా గ్రామంలో పనిచేయడం మేము అదృష్టంగా భావించాం అన్నారు ఎందుకంటే ప్రతి సమస్యను చాలా తెలివిగా తొందరగా పరిష్కరించడంలో ముందుండే వారు అన్నారు మాకు తెలియని విషయాలు కూడా మాకు తెలియజేసి గ్రామ అభివృద్ధిలో అదేవిధంగా గ్రామానికి అవార్డులు తేవడంలో ముందు వరుసలో మా కార్యదర్శి ఉండడం మాకు గర్వకారణం అన్నారు. ఇలాంటి కార్యదర్శి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఉద్యోగస్తుల జీవితాల్లో బదిలీ అనే ప్రక్రియ ఉంటుంది కాబట్టి వికాస్ రెడ్డి ఎక్కడ పనిచేసిన నిబద్ధతతో పనిచేసి రాష్ట్ర జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్, మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ మాజీ ఉప సర్పంచ్ ఇటమైన కనకయ్య , మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కమ్మరి బాలరాజు మరియు వార్డు సభ్యులు గణేష్ ,కర్ణాకర్, పద్మ నాగేష్, వసంత యాదగిరి, కుంట శీను, రాజు మరియు గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి , ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుంట సత్యం, నరేష్ రెడ్డి, గీసు మల్లేశం, గౌరమ్మ గారి వెంకటరెడ్డి మరియు గ్రామ యువకులు చిన్నారెడ్డి, శ్రీశైలం సంఘు నవీన్, చింతకాయల స్వామి, కుంట యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ కుంట స్వామి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ కమాన్ వద్ద వరద నీటి పైప్‌లైన్ పనుల పరిశీలన

## డ్రైనేజీల్లోకి వర్షపు నీటిని మళ్లించొద్దని కాలనీవాసుల విజ్ఞప్తి



**హైదరాబాద్ జూన్ 4(మీడియా టుడే):**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్, ప్రగతినగర్ కమాన్ వద్ద చేపడుతున్న వరద నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు సాధారణ డ్రైనేజీ వ్యవస్థలోకి వర్షపు నీటిని మళ్లించకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. వరద నీటిని డ్రైనేజీ పైప్‌లైన్లలో కలిపితే భారీ వర్షాల సమయంలో ఒత్తిడి పెరిగి డ్రైనేజీలు పొంగిపొర్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీంతో సాయికృష్ణ కాలనీ, చందు లేఔట్, ఎన్ఆర్ఐ కాలనీతో పాటు పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వరదల కారణంగా అపార్ట్‌మెంట్‌లలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, తాగునీరు కలుషితమవడంతో పాటు సెల్లార్లలో నిలిచిన నీటి కారణంగా వాహనాలు దెబ్బతిని ఆర్థిక నష్టాలు వాటిల్లాయని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థకు సంబంధం లేకుండా వరద నీటి మళ్లింపునకు శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని కాలనీవాసులు అధికారులను కోరారు. ఈ పరిశీలనలో నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ, ఏఈ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బొట్ల తిరుపతి, శరత్ రెడ్డి, దారుకోల్ శ్రీనివాస్, సురేష్, తిరుపతి రెడ్డి, హరీష్, సాయి, రమేష్, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 4 :**
నిజామాబాద్ జిల్లా జాతీయ రహదారి 44వ నెంబర్ నేషనల్ హైవే డిచ్ పల్లి వద్ద కారును వెనుక నుండి బుల్లెట్ బండి ఢీ కొట్టి ఇద్దరు మోటార్ సైకిల్ నుండి కింద పడ్డారు. అప్పుడే వారిపై నుండి వెనుక నుండి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ దూసుకెళ్లి కొంత దూరం ఈడ్చుకెల్లడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. బుల్లెట్ బండి పై ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ నుండి ఆర్మూర్ వైపు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం జరిగింది. పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

## విద్యార్థినికి ఉపాధ్యాయుల గ్రామస్తుల ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన తాడూరి అన్వితకు మొదటి లిస్ట్ లోనే బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయింది. ఇటీవలే అన్విత తండ్రి మృతి చెందారు... చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితి. ఈ క్రమంలో అమ్మాయి చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, మల్యాల పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, తాటిపెల్లి పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, భూపతిపూర్ ప్రధానోపాధ్యాయురాలు రమణి అందరు కలిసి 22వేలు, భూపతిపూర్ గ్రామ దాతలు 8వేలు, చింతలూరు విశ్వబ్రాహ్మణ సంఘం 10 వేలు, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు 5 వేలు, సర్పంచ్ వనిత రమేష్ 2500, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ 3 వేలు, రాజేశం 4 వేలు మొత్తంగా 54500 రుపాయలు గురువారం అన్వితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్, రాజేంద్ర ప్రసాద్, మారంపెల్లి లక్ష్మీనారాయణ, మామిడిపల్లి మహేష్, నాయకులు రమేష్, శ్రీనివాస్, రవి, గ్రాబస్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## .జిల్లా కలెక్టర్ కె. హరిత



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,**
**జూన్04( మీడియా టుడే ):**
ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని దాస్నాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ కె. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సహాయంగా రూ.95,100లను అందజేసినట్లు పేర్కొన్నారు.అలాగే పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న బాధిత కుటుంబానికి రూ.9 వేల ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని హౌసింగ్ పి డిని ఆదేశించడం జరిగిందని తెలిపారు బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయక చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అన్నారు .

## కమ్యూనిస్టులపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**- పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏఐవైఎఫ్ డిమాండ్**

**- ప్రజల హక్కుల కోసం పోరాడిన కమ్యూనిస్టుల చరిత్రను వక్రీకరించొద్దని సూచన**

**ఉప్పల్, జూన్ 4 (మీడియా టుడే ప్రతినిధి):**
కమ్యూనిస్టు పార్టీలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. కమ్యూనిస్టు ఉద్యమాలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు.దేశంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత హక్కుల కోసం కమ్యూనిస్టు ఉద్యమాలు నిరంతరం పోరాడాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం జైలు శిక్షలు అనుభవించి, ప్రాణత్యాగాలు చేసిన కమ్యూనిస్టుల చరిత్రను వక్రీకరించడం సరికాదన్నారు. నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఖాళీ ఉద్యోగాల భర్తీ వంటి ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన సమయంలో కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు.2019 ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలతో కలిసి పనిచేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు వారిపైనే విమర్శలు చేయడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు, భూసంస్కరణలు వంటి అనేక హక్కులు కమ్యూనిస్టు ఉద్యమాల పోరాట ఫలితమేనని పేర్కొన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాలపై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని వామపక్ష కార్యకర్తలు, కార్మికులు, రైతులు, యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు ఉద్యమాలపై ఎలాంటి దుష్ప్రచారం జరిగినా యువత తిప్పికొడుతుందని హెచ్చరించారు.

# రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగుకు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలి

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్4:**
పంట మార్పిడి చాలా అవసరమని సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో 60 ఎకరాలలో పంటలు కాలిపోయాయని, నలుగురు మనుషులు కూడా మరణించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను గ్రామ సభలో తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. చెరువు మట్టిని రైతులు పంట పొలాలకు తీసుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు. పంటలు వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో రసాయనాలు చనిపోతున్నాయని,రసాయనం తగ్గిపోవడం వల్ల భూమికి నష్టం జరిగి దిగుబడి తక్కువ వస్తుందని రైతులు వ్యర్థాలు కాల్చోద్దని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభం విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోనే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యంకల్పించనున్నట్లు తెలిపారు.పిల్లలను ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రుల ఆశ ఉంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను పటిష్టం చేసి నాణ్యమైన ఆహారం విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న భూములకు పట్టాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాళ్ళందరికీ పట్టాలింపించేలా చర్యలుతీసుకుంటున్నామన్నారు .గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు.

పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా అర్హులకు పట్టాలు జారీచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 వేల ఎకరాలలో సర్వేజరుగుతుందని, సర్వే తదుపరి పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 200 కోట్లతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పరిశ్రమలు, గోదాములు నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. 50 కోట్లతో 20 వేల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడేప్పాడు వరకు 4 వరుసల రహదారి అభివృద్ధి చేయనట్లు తెలిపారు.గణపురం రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మత్తులకు 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలు జిల్లాలో విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయని అందులో భాగంగా 4,6,8, 10 తేదీలలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ లలో వార్డు, గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీ లో జరిగే వార్డు, గ్రామసభలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకెళ్లేందుకు గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీ వరకు శాఖల వారీగా కార్యక్రమం రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ లినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఎలాంటి పంటలు సాగు చేయాలో వ్యవసాయ అధికారులు గ్రామ సభలలో రైతులకు వివరించాలని సూచించారు. వర్షాకాలంలో మురుగనీటి నిలువలు లేకుండా మురుగు కాలువలు పరిశుభ్రం చేయాలని సూచించారు. ఘన వ్యర్థాలు నిర్వహణ పకడ్బందీగా చేయాలన్నారు. వ్యర్థాలను వేరుచేసి నిర్వహణ చేపట్టాలన్నారు. అటవీ శాఖ ద్వారా వనమహోత్సవం గ్రామపంచాయతీలో మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించాలి అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటర్ తమ యొక్క ఓటు వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు తప్పకుండా పరిశీలన చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వస్తారని తమ వివరాలు అందజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, సిఐ కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, వైద్య, విద్యుత్ ఇరిగేషన్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బెట్టింగ్, జూదం, మట్కా, గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ నితికా పంత్**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్04( మీడియా టుడే ):**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో గురువారం జిల్లా ఎస్పీ నితికా పంత్ , జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరతగతిన స్పందించాలని అన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకొని, వారి పురోగతి కి కృషి చేయాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా



చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్ , ఆసిఫాబాద్ డిఎస్పీ అశోక్ , జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ , సబ్ ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.

# విదేశీ పౌరుల వివరాల నమోదు తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

**వసతి కల్పించే సంస్థలు, విద్యాసంస్థలకు డీసీపీ సూచన**

**ఓయూ క్యాంపస్, జూన్ 4 (మీడియా టుడే ప్రతినిధి):**
సికింద్రాబాద్ జోన్ పరిధిలో విదేశీ పౌరులకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని డీసీపీ రక్షిత కె. మూర్తి తెలిపారు. విదేశీ పౌరులు, విదేశీ విద్యార్థులకు వసతి కల్పించే సంస్థలు, వారికి విద్య అందించే విద్యాసంస్థలు ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ యాక్ట్-2025 నిబంధనల ప్రకారం ఫారం-11, ఫారం-111(సీ) ద్వారా సంబంధిత సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.విదేశీ పౌరులు లేదా నేపాల్ దేశ పౌరులకు వసతి కల్పిస్తున్న ఇంటి యజమానులు, హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, ఆసుపత్రులు తదితర నివాస సౌకర్యాల నిర్వాహకులు వారి పూర్తి వివరాలను వెంటనే ఫారం-111(సీ) ద్వారా సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. నమోదు చేసిన సమాచారాన్ని ఏడాది పాటు భద్రపరచాలని సూచించారు.విదేశీ విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలు ఫారం-11 ద్వారా పూర్తి సమాచారాన్ని సమర్పించాలని తెలిపారు. విదేశీ పాస్‌పోర్ట్, ఓసీఐ కార్డు కలిగిన వారు, నేపాల్ నుంచి వచ్చిన వ్యక్తులు కూడా ఈ నిబంధనల పరిధిలోకి వస్తారని వివరించారు.ఫారం-11 లేదా ఫారం-111(సీ) సమర్పించడంలో విఫలమైన వారిపై ఫారినర్స్ యాక్ట్ సెక్షన్-23 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సమాచారం అందించినా, ఉద్దేశపూర్వకంగా వివరాలను దాచిపెట్టినా సంబంధిత వ్యక్తులు, సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నాచారం డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

**- కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి**



**ఉప్పల్, జూన్ 4 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఈడీ పంకజకు గురువారం వినతిపత్రం అందజేశారు.నాచారం డివిజన్‌లో ఇప్పటికే పలు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించినప్పటికీ, మిగిలిన ప్రాంతాల్లో పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తే సమస్య పూర్తిగా తీరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కాకపోవడంతో కొన్ని రోడ్ల నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 4, 2026:**
ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డి ఎ పి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**-ఎస్ఐఆర్ పై కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.శిక్షణ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూజిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు.ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు.మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ (ఎపిక్ ) నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతంపై సమీక్ష



**ములుగు జిల్లా జూన్ 4,మీడియా టుడే.**
ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి బడే నాగజ్యోతి హాజరై పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు గ్రామంలోని స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ, పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించాలని, పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు

**నూతన సబ్ స్టేషన్ల కోసం స్థలాల కేటాయింపు - పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 4 :**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల, స్థంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, భూ కేటాయింపులు, పూర్తయిన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాల అంశాలపై చర్చించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇండోర్ సబ్ స్టేషన్, సింఫనీ కాలనీ, పోచారం, లకడారం సబ్ స్టేషన్లు పనులు తుది దశకు చేరుకున్నయని.. అతి త్వరలో వీటిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.. మాదారం, రామేశ్వరంబండ, ఉస్మాన్ నగర్, బొల్లారంల పరిధిలో సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం భూ కేటాయింపులు సైతం పూర్తయ్యాయని.. ఆర్థిక శాఖ నుండి ఒక్కో సబ్స్టేషన్కు రూ 5 కోట్ల నిధులు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. వెంటనే నిధులు మంజూరు చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇనుప విద్యుత్ స్తంభాలు ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని .. తక్షణమే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ఘాతంతో పశువులు మృతి చెందితే కాలయాపన చేయకుండా వెంటనే సంబంధి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సబ్స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు అందిస్తే రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలాలు కేటాయించడం జరుగుతుందని అధికారులకు తెలిపారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర విద్యుత్ అందించి అద్భుతంగా పనిచేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పని చేయాలని కోరారు. మున్సిపాలిటీల పరిధిలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న స్తంభాలను వెంటనే తొలగించడంతోపాటు నూతన స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని.. వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి సిఎస్ఆర్ నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, ఏడిఈ లు సంజయ్, దుర్గా ప్రసాద్, నాగరాజు, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, ఏఈలు పాల్గొన్నారు.

# రైతన్నల ఆవేదనకు అద్దం పట్టిన కొడకండ్ల ఘటన..!



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 04:**
కొడకండ్ల మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత రెండు నెలలుగా రైతుల ధాన్యం కొనుగోలు కాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన రైతులు నేడు రోడ్డుపై ధర్నాకు దిగడం అత్యంత బాధాకరం.ఎండలో, వానలో కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన రైతులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదనే నిరాశతో రైతులు రోడ్డుపై ధాన్యాన్ని చల్లి, కొంత ధాన్యాన్ని తగులబెట్టి నిరసన వ్యక్తం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.రైతు కన్నీరు దేశానికి శాపం.రైతు పండించిన ధాన్యం రోడ్లపై కాలిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది..? రైతుల బాధలు కనిపించడం లేదా..?తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.రైతు చెమటతో పండిన ధాన్యానికి విలువ ఇవ్వని ప్రభుత్వాన్ని రైతాంగం ఎప్పటికీ క్షమించదు. రైతన్నకు న్యాయం చేయాలి..! ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలి..! రైతుల ఆవేదనకు ప్రభుత్వం వెంటనే స్పందించాలి..!

# పెద్దమ్మ తల్లి పండుగ



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో గురువారం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు. ఆయా సంఘాల సభ్యులందరు కలిసి డప్పు చప్పుళ్లతో గొర్రె పొట్టేళ్ళతో పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు. అందరూ చల్లగా ఉండాలని, పంటలు బాగా పండాలని, పాడి పశువులు అభివృద్ధి చెందాలని అమ్మ వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 4, 2026 :**
ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉపపాలన అధికారి డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టాలని, ఎన్యుమరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని, సరైన అర్హత గల ఓటర్ల ముసాయిరా జాబితా తయారుచేసి, నివేదికల పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31 తేదీన ప్రచురించాలని తెలిపారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని, జూలై 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం, ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మ్యాపింగ్, ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. లిఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని, విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని, ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణ, ఫారాల పూరింపు, జాబితా పరిశీలన, ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, 2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన, చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ, ఎన్యుమరేషన్ ఫారం లో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6, డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో, ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950, ఆన్లైన్ లో యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు.అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత వ్యాఖ్యలపై ఖమ్మంలో గర్జించిన తెలుగు మహిళలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఇటీవల హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో కల్వకుంట్ల కవిత ఎన్టీఆర్ విగ్రహం పై చేసిన వ్యాఖ్యలకు స్పందించి తీవ్రంగా ఖండిస్తూ తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ముందుగా మహిళా నాయకురాళ్ళు పాదయాత్రగా బయలుదేరి డౌన్ డౌన్ కవిత అంటూ నినాదాలతో ఎన్టీఆర్ సర్కిల్ లో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు, అన్నగారి విగ్రహానికి పాలాభిషేకం చేశారు, అనంతరం తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి మీడియాతో మాట్లాడుతూకవిత తాము అధికారంలోకి వస్తే ఎన్టీఆర్ విగ్రహం కూల్చి ఆంధ్రకు పంపిస్తామని చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని వెంటనే వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు, నీ తండ్రి కెసిఆర్ కు రాజకీయ బిక్ష పెట్టింది ఎవరో తెలుసుకోని మాట్లాడాలని, బతుకునిచ్చిన బాంధవుడు పేరు నీ అన్నకు ఎందుకు పెట్టారో మీ తండ్రిని అడుగు అని అన్నారు,మీ అన్న కేటీఆర్ మీ తండ్రి గారైన కెసిఆర్ నోటి దూల మాటలకే ఇంట్లో కూర్చున్నారు, టిడిపి జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీకి ఏం జరిగిందో తెలుగు ప్రజలకు తెలుసు అన్నారు, మా కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ నే పాతాళనికి తొక్కాం నువ్వెంత అని అన్నారు, ఎక్కడో బ్యూటీ పార్లర్ నడుపుకొనే నీకు అయ్యా చాటున అవినీతి చేసి ఎదిగిన నువ్వు మహానుభావుడు ఎన్టీఆర్ గారి విగ్రహం టచ్ చేసే స్థాయి నీకు లేదు ఖబడ్దార్ అని అన్నారు. కవిత నీ సంగతేందో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియదా బతుకమ్మ ఆడుతూ అందరి దృష్టి మరల్చి 200 కోట్లతో మద్యాన్ని ఢిల్లీ, బీహార్, దాక మోసకపోయి తెలుగు ఆడపడుచుల గౌరవం తీసి ఒక మహిళ చేయకూడని మద్యం కుంభకోణం చేసి జైలు పాలైతివి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద దోచి వాటి పంపకాల్లో కుటుంబ విభేదాలు తలెత్తి వేరే పార్టీ పెట్టిన నీవు వార్డు మెంబర్ గా గెలవలేవు సీఎం అయితావా తిన్నింటి వాసాలు లెక్క పెట్టే మీ కుటుంబ పార్టీలు ఇలాంటి వ్యాఖ్యలతో భూస్థాపితం అవడం ఖాయం అని అన్నారు. ఇకనైనా మీరు మీ కుటుంబం టిడిపి నేతలపై నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి లేకుంటే తెలంగాణలో తిరగనివ్వం ఖబడ్దార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేకల సత్యవతి, మందపల్లి రజిని, కోనేరు రాణి, తాడిశెట్టి స్వాతి, సౌలం లావణ్య, వలగపూడి విజయలక్ష్మి, రంగిశెట్టి మంగమ్మ, మట్టరీ రాణి, మేడిపల్లి రమాదేవి, బేబీ వైదేహి మహిళా అభిమానులు, పాలడుగు కృష్ణ ప్రసాద్, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కృష్ణమాచారి, ఎల్లంకి నరసింహారావు, బి.రాందాస్ అనంత కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్నికాపాడుకుందాం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - గ్రామాలలో చెత్త నిర్వహణ, పరిశుభ్రతపైప్రత్యేకదృష్టిసారించాలి**

**ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రీయవ్యవసాయాన్నిప్రోత్సహించాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అపోహలను వీడి ప్రజలు సహకరించాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్.ఐ.ఆర్. లక్ష్యం**






**నేలకొండపల్లి జూన్ 04 మీడియా టుడే**
భవిష్యత్తు తరాల కోసం మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్మాట్లాడుతూగ్రామ, వార్డు సభలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్య వేదికలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేసి, ప్రజలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిపై గ్రామస్తులతో చర్చించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలైన ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉన్న నేపథ్యంలో బోర్‌వెల్ సౌకర్యం కలిగిన రైతులు షార్ట్ డ్యూరేషన్ వరి సాగు చేపట్టవచ్చని తెలిపారు. పంటలకు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలలోచెత్తనుసమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న జనాభానేపథ్యంలో పర్యావరణకాలుష్యంపెరుగుతోందని, ప్రస్తుతం స్వచ్ఛమైన తాగునీటి కోసం డబ్బులు చెల్లిస్తున్నామని, భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలి కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రాకుండా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలనిసూచించారు.భవిష్యత్ తరాలు మెరుగైన జీవనం సాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఒకేరోజు కుంభవృష్టి తరహా వర్షాలు కురిసి వరదలు సంభవిస్తున్నాయని, అడవుల నరికివేత కారణంగా కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. కోతుల సమస్యకు తక్షణ పరిష్కారం లేదని, గ్రామస్థులుతమజీవనవిధానంలో మార్పులు చేసుకుంటేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాకు సమగ్ర విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరాన్ని వివరించిన కలెక్టర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురుగు కాల్వల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.వరదల సమయంలో ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి లోతట్టు ప్రాంతాల నుంచి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలి పోవడం, విద్యుత్ స్తంభాలు, పెద్ద చెట్లు కూలిపోవడం వంటి ఘటనలతో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో అధికారుల హెచ్చరికలను పట్టించుకోకుండాప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకోవడంకూడా ప్రాణాపాయానికిదారితీస్తుందనిహెచ్చరించారు.పాతబడిన ఇళ్లలో నివసించే వారు భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు లేదా ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదలసమయంలో అనవసరంగా బయటకు వెళ్లవద్దని, విపత్కర పరిస్థితుల్లో హీరోఅవ్వాలనిప్రయత్నించవద్దని హితవు పలికారు.ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా ఓట్లు తొలగిపోతాయనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని కలెక్టర్స్పష్టంచేశారు.స్వాతంత్ర్యం అనంతరం పలుమార్లు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించారని, ఓటరు జాబితా శుద్ధీకరణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు మాత్రమే తొలగిస్తామని చెప్పారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోరని భరోసా కల్పించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి మిగిలిన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను నమోదు చేసి ప్రభుత్వం గుర్తించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒక దానిని జతచేసి సమర్పించాలని సూచించా... జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని సూచించారు.జూలై 1, 1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినాఒకరిపత్రంసమర్పించాలని తెలిపారు.డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తండ్రి, తల్లిఇద్దరిపత్రాలుసమర్పించాల్సి ఉంటుందని వివరించారు.సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి జ్యోతి, ఆత్మ పిడి బి.సరిత, ఏవో ఉమా నగేష్, పశువైద్యులు జగ్గులాల్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం ఎఎంసి గోదాం రుద్ర కాటన్ మిల్లు మీనాక్షి జిన్నింగ్ మిల్లుల పరిశీలన

**ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్"**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్4**
అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం కాటారం మండలంలోని ఏఎంసి గోదాం, రుద్ర కాటన్ మిల్లు మరియు మీనాక్షి జిన్నింగ్ మిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.ధాన్యం దిగుమతి సమయంలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత ఇన్‌చార్జ్‌లకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గోదాంలలో సరైన వసతులు కల్పించడం, తగిన భద్రతా చర్యలు తీసుకోవడం, ధాన్యం నాణ్యతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.



## జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

జనగణన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జనగణన నిర్వహించాలన్నారు. జనగణన సిబ్బందికి అవసరమైన శిక్షణ, సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన కూచన గణేష్

**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే జూన్ 4**



భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కూచన రాజేందర్, స్వప్న దంపతుల కుమారుడు కూచన గణేష్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ కనబరిచాడు. ఓబీసీ విభాగంలో 904వ ర్యాంకు సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ వచ్చిన గణేష్ పదో తరగతిలో 10 జీపీఏ సాధించాడు. అనంతరం ఇంటర్మీడియట్‌లో 980 మార్కులు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలన్న లక్ష్యంతో కృషి చేసిన గణేష్, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా తన కలను సాకారం చేసుకునే దిశగా ముందడుగు వేశాడు. గణేష్ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేశారు. అతని విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## వార్డు సభలు



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**

రాయికల్ పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా గురువారం 1వ, 2వ, 3వ వార్డులలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నద్ధతకు సంబంధించిన కార్యాచరణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 2..3 వార్డుల్లో మహిళా సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ మనోహర్, కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ అలీ, ఏఈ నవీన్, మేనేజర్ వెంకట్, మెప్మా ఆర్పిలు, అంగన్వాడీలు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలి

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలని,విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట నగర్ వన్ యోజన పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

అటవీ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యాచరణ ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా మెదక్ జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 12 వరకు ప్రత్యేక పర్యావరణ ఇతివృత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా జూన్ 5 శుక్రవారం నాడు ఉదయం 9:30 గంటలకు మెదక్ జిల్లాలోని అక్కన్నపేట నగర్ వన్ యోజన పార్క్ వేదికగా ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ పర్యావరణ మహోత్సవానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, మరియు ప్రకృతి సమతుల్యతను కాపాడటంపై ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టను న్నారనీ, మెదక్ జిల్లా అటవీ శాఖ అధికారి జోజి గురువారం ఒక ప్రకటనలో కోరారు.



## ఖమ్మం జాయింట్ కలెక్టర్,డిపిసి కమిటీ చైర్మన్‌ను కలిసిన ఖమ్మం జిల్లా కాంట్రాక్టర్లు జెఎసి నాయకులు

**-నారపోగు ఉదయ్ కన్వీనర్ కాంటాక్టర్స్ జేఏసీ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గురుకులాల టెండర్లులలో ఐటీ రిటర్న్స్ ,ట్రేడ్ లైసెన్స్ ,ఫస్ట్పె , ఎక్స్పీరియన్స్ ,ప్రిఫెరబుల్ సర్టిఫికెట్ల మినహాయింపుడ కిరాణం గుడ్డు(ఎగ్ ) టెండర్ల ను డీపీసీ లెవల్ లో ఇవ్వాలి గురుకులాల యందు ఉన్న కిరాణం మరియు గుడ్డు(ఎగ్ ) టెండర్ల నీ కూడా గతంలో జరిగిన డీపీసీ విధానంలోనే టెండర్స్ ఇవ్వాలిఅదే విధముగా క్యాటరింగ్ కూరగాయలు ఫ్రూట్స్ చికెన్ మటన్ స్వీపింగ్ శానిటేషన్ టెండర్లు గతంలో జరిగిన విధంగానే డీపీసీ పద్ధతిలో ఇవ్వడం జరిగినది. కానీ, ఈ టెండర్స్ నియామ నిబంధనలు సామాన్యుల (బీసీ స్సీ స్టీ మైనారిటీ) కు టెండర్స్ వచ్చేవిధంగా లేవు. కొత్తగా వచ్చే టెండర్స్ దారులకు కూడా అవకాశం కల్పించాలని అదేవిధంగా ఐటీ రిటర్న్స్ , ట్రేడ్ , లైసెన్స్ , ఫస్ట్పె , ఎక్స్పీరియన్స్ , ప్రిఫెరబుల్ ఎస్టీ మరియు మైనార్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ కోరడం జరుగుతుంది. కావున మినహాయింపు ఇస్తూ మమ్ముల్ని ఆదుకోవాలని గౌరవ ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ ని కోరుకుంటున్నాము...ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాంట్రాక్టుల జెఏసి జిల్లా కన్వీనర్ ఉదయ్, ఖమ్మం జిల్లా నాయకులు చిరంజీవి,శరత్, ప్రసాద్, బాలరాజు,రత్తయ్య నాగరాజు శ్రీనాథ్ భాస్కర్ నాగేంద్రబాబు,గోపాల రావు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్మూర్ లో ప్రియాంక, భారతి క్లినిక్ సీజ్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 4 :**

ఆర్మూర్ పట్టణంలో అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రియాంక, భారతి క్లినిక్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గురువారం సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై అధికారులు చర్యలు చేపట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఆర్మూర్ పట్టణంలోని కమలా నెహ్రూ కాలనీలో నిర్వహిస్తున్న ప్రియాంక, భారతి క్లినిక్‌లను జిల్లా వైద్య అధికారి డి ఎం హెచ్ ఓ రాజశ్రీ ఆధ్వర్యంలో అధికారులు గురువారం సీజ్ చేశారు. ఈ క్లినిక్ లలో అర్హత లేని వ్యక్తులు వైద్యం అందిస్తున్నారని స్థానికులు గతంలోనే ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం కూడా ఈ క్లినిక్‌లపై అధికారులు చర్యలు తీసుకుని, నకిలీ డాక్టర్ సమీర్ రాయ్‌పై కేసు నమోదు చేశారు. అయితే, నిబంధనలను ఉల్లంఘించి మళ్లీ వైద్య సేవలు అందిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో, స్థానికుల ఫిర్యాదు మేరకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించి, క్లినిక్‌లను సీజ్ చేశారు. అర్హత లేని వైద్యుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డి ఎం హెచ్ ఓ రాజశ్రీ మాట్లాడుతూ,



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అర్హత కలిగిన వైద్యుల వద్దనే చికిత్స పొందాలని సూచించారు. నకిలీ వైద్యుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు ప్రజల సహకారం తప్పనిసరి అని ఆమె అన్నారు. అయితే, పోలీసులు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. స్థానిక పోలీసులు ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించాలని కోరారు.

# జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న పిట్టల ఆర్గానిక్స్

**ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేసిన ఢిల్లీ, ముంబై విద్యార్థులు**

**రైతులకు మౌలిక సహకారం అందించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి: ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 4):**

తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ విధానాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్ పిట్టల ఆర్గానిక్స్ వ్యవసాయ క్షేత్రం జాతీయ స్థాయిలో ఆకర్షణగా నిలుస్తోంది. దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలో భాగంగా గురువారం ఈ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అధ్యయనం చేశారు. ఢిల్లీలోని అంబేద్కర్ యూనివర్సిటీతో పాటు ముంబై, పిలానీ ప్రాంతాలకు చెందిన విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రకృతి వ్యవసాయ విధానాలు, తక్కువ నీటి వినియోగంతో అధిక దిగుబడులు సాధించే పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పిట్టల ఆర్గానిక్స్ వ్యవస్థాపకుడు పిట్టల శ్రీశైలంను విద్యార్థులు అభినందించారు. ప్రకృతి వ్యవసాయంలో అమలు చేస్తున్న వినూత్న విధానాలు తమ పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,... రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేయడం ఘట్‌కేసర్ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. పిట్టల ఆర్గానిక్స్ వంటి వ్యవసాయ క్షేత్రాలు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం రైతులకు ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహకారం, ప్రోత్సాహకాలను అందించాలని ఆయన కోరారు. కనుమరు గవుతున్న సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు సేంద్రియ ఎరువుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందడంతో పాటు రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ విధానాలు భవిష్యత్ వ్యవసాయానికి దిక్సూచిగా నిలుస్తాయని ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# గద్వాల జిల్లాలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం

**గుడ్డెం దొడ్డి పంపుహౌస్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి.**

**జిల్లా ప్రాజెక్టులపై ఫోటో ఎగ్జిబిషన్, పీపీటి ప్రజెంటేషన్.**

**సీఎం పర్యటనకు భారీ బందోబస్తు.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**

జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం తిరిగి వెళ్లే సమయంలో సీఎం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు, మీడియా ప్రతినిధులకు అభివాదం చేస్తూ కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు సీఎంకు పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలతో పాటు, పకడ్బందీ ఏర్పాట్లు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారం, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసురాజు, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంత పూడ్చివేత -మీడియా టుడే కథనానికి స్పందన



**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:** రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల గుంతను గురువారం మున్సిపల్ సిబ్బంది పూడ్చివేశారు. తాగునీటి పైపులైను వాలు మరమ్మత్తు కోసం గుంత తవ్వి వారం రోజులైనా పనులు పూర్తి కాకపోవడంతో...మే 30న మీడియా టుడేలో ప్రచురితమైన “గుంతతో చింతలూ” అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి... సిబ్బందితో మరమ్మతు పనులు పూర్తి చేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

## దీక్ష విరమించిన గ్రామ దీపికలు

**మీసమస్యలనుప్రభుత్వం దృష్టికితీసుకు**

**పోతాసర్పంచ్ శీలం వెంకటలక్ష్మి**



**నేలకొండపల్లి జూన్ 4 మీడియా టుడే** నేలకొండపల్లి మండలకేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద గత 14 రోజులుగా వివోఏలు (గ్రామ దీపికలు)చేపట్టిన సమ్మె నేటితో ముగిసింది. ఎన్నికల హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వంతమను అన్ని విధాలా ఆదుకోవాలనికోరుతూవారు ఈదీక్షనుచేపట్టారు. గురువారం నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి సమ్మె శిబిరాన్ని సందర్శించారు. దీక్షలో ఉన్న వివోఏల వద్దకు వెళ్లి,వారి సమస్యలను. డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ హామీతో సంతృప్తి చెందిన వివోఏలు తమ సమ్మెను విరమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు.

# ఇండ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్తు తీగల సమస్యలు

**విద్యుత్తు లేని ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి!**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 4**

ఇండ్ల పైనుంచి వెళ్తున్న విద్యుత్తుతీగలు సమస్యలు అలాగే విద్యుత్ లేని ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు సంబంధించి పుల్లు రామయ్యపల్లిమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటేకార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో వ్యవసాయ పొలాలలో విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు మార్చేందుకు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తు ఇచ్చినట్లయితే ఉచితంగా మారుస్తారని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని ఇళ్లకు పోల్స్ వేసి ఉచితంగా విద్యుత్తు ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. మన ఇంటిని మన వాడను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రంగా ఉంటేనే పరిపూర్ణమైనటు ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు. అటవీశాఖ, సింగరేణి గమున్సిపాలిటీ నుంచి మొక్కలు ఇస్తారని ప్రతి ఇంటిలో మొక్కలు పిల్లల్ని ఏ విధంగా పెంచుతామో వృక్షాలను కూడా అదే విధంగా పెంచాలని సూచించారు. మొక్కలు పెంచడం వల్ల ఫలాలు రావడంతో పాటు వాతావరణ సమతుల్యత నుండి కాపాడుతుందని తెలిపారు. గ్రామాలు, వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి అలాగే పాఠశాలలకు అవసరమై నటువంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రైతులు, పేదల పిల్లలు మంచిగా చదువుకుని ఐపిఎస్, ఐఏఎస్, ఇతర శాఖల అధికారులుగా ఎదగాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుం దని తెలిపారు. పాఠశాలలకు అవసరమైన మరమ్మతులు చేపట్టేం దుకు ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం నాటికి యూనిఫామ్స్ పుస్తకాలు నోటు పుస్తకాలు అందించడంతో పాటు విద్యార్థులకు 21 కిట్లతో వెల్కం చెప్పాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రైవేట్ స్కూల్ కి వెళ్తున్న విద్యార్థులపై ఫోకస్ పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాల మీద ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో 78000 మంది నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లాకు చెందిన 2700 మంది నిరుద్యోగ యువతకు ప్రైవేటు కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. సింగరేణి, టాస్క్ ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తూ యువతకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు శిక్షణ పొందాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని జిల్లా కేంద్రంలో ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాథ ల్యాబ్ ఏర్పాటు చేయనట్లు తెలిపారు. విద్య వైద్యంతో పాటు అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొడవటంచ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయాన్ని యాదగిరిగుట్టలాగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే బుగులోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రహదారి కోనేరు, ఐమాక్స్ లైట్లు పెట్టి కళ్యాణమండపాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు జనగణలో పాల్గొనాలని సూచించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. చిరునామాలో మార్పులు చేర్పులు మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపు వంటి విచారణకు బూతు స్థాయి అధికారులు ఇంటింటికి వస్తారని సమాచారం ఇవ్వాలని తెలిపారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ” మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రజాప్రణాళిక కార్యక్రమంలో 4,6,8,10 తేదీల్లో ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డులలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్షాకాలం సన్నద్ధత ఈ సంవత్సరం ఎల్ నినో వల్ల వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచన మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవగాహన కలిగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ మండల జిల్లా స్థాయిలో పంటల సాగుపై కార్య చరణ తయారు చేయాలని సూచించారు. నీటి ఎద్దడిని తట్టుకునే పంటలు సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలని సూచించారు. వర్షాలు వస్తే తక్షణమే మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఫ్లాష్ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మురుగునీటి నిలువ లేకుండా వార్డులలో మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొన్నందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అతను కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్యవైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, కౌన్సిలర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పలు వార్డులలో అవగాహన సమావేశం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగముగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా గురువారం నాడు మెదక్ పట్టణంలోని వార్డు నెంబర్లు 01, 02, 03, 04, 05, 16 ,17 ఌ 18 వార్డులలో వార్డు సభలు సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇందులో మున్సిపాలిటీ చేపట్టుచున్న వివిధ కార్యక్రమాలు అనగా ఘణ వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంటి వద్ద మరియు వివిధ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు, మురికి కాలువలను పూడిక తీయుట మరియు మురికి కాలువల శుభ్రత, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేపట్టనున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించుట, వివిధ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూచుట, పట్టణంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించుట, రోడ్లను మరియు వీధి దీపాలను మెయింటెనెన్స్ చేయుట, మొక్కలు నాటుట, పర్యావరణ పరిరక్షణ గురించి తీసుకోనున్న చర్యలు, వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు మరియు మున్సిపాలిటీ నుండి చేపట్టనున్న వివిధ ఇతర కార్యక్రమాల గురించి వార్డు సభలలో ప్రజలకు వివరించడం జరిగినది. ప్రజలు వార్డులలో గల వివిధ సమస్యల గురించి తెలిపినారు. ఈ వార్డు సభలకు చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ వై నవీన్, టౌన్ ప్లానింగ్ అధికారి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మేనేజర్ , సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్, సంబంధిత వార్డుల వార్డు అధికారులు, మున్సిపల్ ఇతర సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించండి : హెచ్ఎం సాంబయ్య



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

ఎల్కపల్లిలో ఇంటింటి ప్రచారం, ప్రభుత్వ విద్యపై అవగాహన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సూచించారు.మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని ఎల్కపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాలను వివరించారు.ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించి అధిక ఫీజులతో ఆర్థిక భారం మోసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ఎస్ యాప్ ద్వారానే ఎరువుల కొనుగోళ్లు చేయాలి

**అలియాబాద్ రైతు వేదికలో డీలర్లు, రైతులకు శిక్షణ**

**జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 4):**

ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పెంచడం, రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎస్ఎస్ (ఫర్టిలైజర్ సేల్స్ సిస్టమ్) యాప్ ద్వారా ఇకపై రైతులు అన్ని రకాల ఎరువులను కొనుగోలు చేయాలని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ తెలిపారు. జిల్లాలోని శామీర్‌పేట్ మండలంలోని అలియాబాద్ రైతు వేదికలో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మండలంలోని ఎరువుల డీలర్లు, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఎఫ్ఎస్ఎస్ యాప్ వినియోగ విధానంపై అవగాహన కల్పించారు. తెలంగాణలో ప్రయోగాత్మకంగా మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఈ యాప్‌ను అమలు చేస్తున్నట్లు చంద్రకళ తెలిపారు. యాప్ ద్వారా ఎరువుల విక్రయాల ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందని, రైతులకు సకాలంలో సేవలు అందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ వ్యవసాయ అధికారి రమేశ్, దుండిగల్ వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ వ్యవసాయ అధికారి సాయి రమేష్, ఉప్పల్ వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజుల దేవరపాడు పంచాయతీలో గ్రామ సభ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
గ్రామంలో పలు సమస్యలపై చర్చ సమాసం నిర్వహించి వాటి నివారణ చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఎర్రుపాలెం మండలం రాజుల దేవరపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమస్యలను నివృత్తి చేయుటకు స్థానిక సర్పంచి పాశం అనూష అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై గ్రామ అభివృద్ధి తీసుకోవలసిన అత్యవసర సేవలు గురించి వివరించారు. గ్రామంలో ముఖ్యంగా సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు నీటి నాణ్యత పై పరీక్షలు చేయించడం, విపత్తుల నిర్వహణ భారీ వర్షాలు వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు,మొక్కల




పెంపకం వంటి సస్యరక్షణ పై దృష్టి పెట్టాలని పలు సూచనలు చేశారు. గ్రామంలో చెత్త నిర్వహణ ఇంటి చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వటం,రీసైకిలింగ్ మరియు కంపోస్ట్ తయార్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ పరిశుభ్రత ప్రజల భద్రత కోసం గ్రామస్తులు అందరూ పంచాయతీకి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీఈవో, ఏపీవో నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులుపాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకం

**.మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 4):**
పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, స్వచ్ఛమైన, హరితమైన భవిష్యత్ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో పర్యావరణ అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోస్టర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం నాలుగు రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానం, రంగుల వారీగా నిర్దేశించిన డస్ట్‌బిన్ల వినియోగం వంటి అంశాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,.. పర్యావరణ హిత చర్యలను ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ సందేశాలను విస్తృతంగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ఈ పోస్టర్లను కలెక్టరేట్‌తో పాటు జిల్లా పరిధిలోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించి, స్వచ్ఛమైన, హరితమైన, స్థిరమైన పర్యావరణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, మెడ్చల్‌కు చెందిన పర్యావరణ ఇంజనీర్ బి. రాజేందర్, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ జి. లింగయ్య పాల్గొన్నారు.

# కోకాపేటలోని దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం ఎవ్వరికీ లీజ్ కు ఇవ్వలేదు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య కురుమ

**హైదరాబాద్, జూన్ 04(మీడియా టుడే):**
గత కొంత కాలంగా దుష్టశక్తులు, సంఘం వ్యతిరేక శక్తులు, అజ్ఞానులు కొంత మంది తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంపై బడా నేతలపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు, విమర్శలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ తిప్పికొట్టారు. ఈ సందర్భంగా గురువారం కోకాపేటలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థుల హాస్టల్ ట్రస్ట్ భవన్, దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అలాగే కురుమల ఆరాధ దైర్యం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి సాక్షిగా ఈ భవనం ఎవ్వరికీ ఎలాంటి లీజుకు ఇవ్వలేదని ఆయన వివరణ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు రాష్ట్ర కురుమలు సహకరించారని, కింది స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగానని పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. కాని తనపై సంఘం పెద్దలపై ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని, ఇక నుంచి అవి మానుకుని సంఘానికి, కురుమలకు సేవలు అందించాలని ప్రభుత్వ విప్ ఐలయ్య సూచించారు. ఎంతో ఆసక్తికరంగా జలిగిన ఈ ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం కురుమ, కురుమ రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహ, జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కంకాల శ్యామ్ కురుమ,



రాష్ట్ర బీసీ సంఘం నేత గొరిగే కృష్ణ కురుమ, షెపర్డ్ ఇంటర్నేషనల్ సంస్థ తెలంగాణా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బూర్గడ్డ నగేష్ కురుమ, కోశికె శ్రీనివాస్ రావు కురుమ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం నేత డాక్టర్ కె.ఎలెందర్, మణికొండ కార్పొరేటర్ ముత్యాలు, చల్లాపూర్ కార్పొరేటర్ శ్రీశైలం, కార్పొరేటర్ కె పోచన్న, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బి. భాస్కర్, ఎన్. మల్లేష్, మణికొండ కురుమ సంఘం మండల అధ్యక్షులు డి భాస్కర్, కే. కుమార్, తదితర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



**వరంగల్ జిల్లా బ్యూరో, జూన్ 4, మీడియా టుడే.**
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గురువారం గీసుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పరిపాలనా విధానాలు, నేరాల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.స్టేషన్‌లో నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీలు, వివిధ రిజిస్టర్లు, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన డీసీపీ, దర్యాప్తు ప్రక్రియలో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతతో పూర్తి చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు .అనంతరం గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష నిర్వహించిన ఆయన, నేరాల నియంత్రణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, కేడీ షీట్ హోల్డర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని డీసీపీ ఆదేశించారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి నేర కార్యకలాపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.తనిఖీ అనంతరం గీసుగొండ పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిశుభ్రత, రికార్డుల సంరక్షణ మరియు సిబ్బంది పనితీరుపై డీసీపీ అంకిత్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే నిబద్ధతతో ప్రజలకు సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మామునూర్ ఏసీపీ ఎన్. వెంకటేష్, గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్, ఎస్ఐ కె. కుమార్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడి బలవన్మరణం

**రాయికల్-మీడియా టుడే-జూన్ 4:**
అప్పుల బాధతో యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన రాయికల్ పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ధనరేకుల రాజేష్ (37)కు వ్యవసాయం, గొర్ల పెంపకంలో నష్టం వచ్చిందని...రెండు సంవత్సరాల క్రితం గల్ఫ్ కు వెళ్లగా అక్కడ పని సరిగా దొరకపోవడం వల్ల అప్పులు ఇంకా ఎక్కువ డిప్రెషన్ కు లోనై బుధవారం రాత్రి గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు



పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు కిటికీ అద్దాలు పగలగొట్టి గ్రిల్స్ తీసివేసి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య ధనరేకుల లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా పోలీస్

## స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రజాప్రతినిధులు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**
గుడ్డం దొడ్డి రిజర్వాయర్, పంప్ హౌస్ సందర్శనకు వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి జిల్లా పర్యటను నీ జిల్లా పోలీస్ యంత్రాంగం విజయవంతం చేసిందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఖూూ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి కి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, క్రీడాలా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి,కర్ణాటక మంత్రి బోసురాజు కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ, గద్వాల్ మీూూ బి.కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ మీూూ ఎ.విజయుడు,రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి శాఖ సమాఖ్య చైర్మన్ సరిత, వాల్మీకి బోయ కో ఆపరేటివ్ చైర్మన్ గట్టు తిమ్మప్ప లు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో 700 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. హెలిప్యాడ్,పంప్ హౌస్ వీఐపీ మార్గాలు పార్కింగ్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు పోలీసు శాఖతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ను సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**
ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ౧+టూ+ణజఖీూ చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందర్శించి ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీ వాకిటి శ్రీహరి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య (౧+టూ+ణజఖీూ) చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య పాల్గొన్నారు.గద్వాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో అందుబాటు లోకి రావడం వల్ల గద్వాల నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి భద్రత పెరిగి వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తున్నాయని అన్నారు.అదేవిధంగా గద్వాల పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గద్వాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గద్వాల అభివృద్ధికి మరిన్ని నిధులు, మరిన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తాం అని సరిత తిరుపతయ్య పేర్కొన్నారు.పాలమూరు ప్రగతి - గద్వాల అభివృద్ధి అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని సరిత తిరుపతయ్య అన్నారు.

# తమ్మర వాగును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు**

**జేసీబీలతో చెత్త తొలగింపు పనుల ప్రారంభం**

**కోదాడ, జూన్ 4 (మీడియా టుడే)-:**
కోదాడ మున్సిపల్ పరిధిలో ప్రవహిస్తున్న తమ్మర వాగు కారణంగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో తమ్మర వాగు ఉప్పొంగి పలు కాలనీల్లోకి వరద నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ నర్సయ్య కలిసి తమ్మర వాగును గురువారం పరిశీలించారు.వాగులో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి, కలుపు మొక్కలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయని గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. జేసీబీల సహాయంతో వాగులోని చెత్తను తొలగించే పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా, నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీఓ సూర్య నారాయణ కమిషనర్ రమాదేవి లుమాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా వర్షాకాలానికి ముందే వాగుల శుభ్రత పనులు చేపడుతున్నామని చెప్పారు. ఎర్నేని వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కౌన్సిలర్ నర్సయ్య స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ్మర వాగు పరిసరాల్లో మరిన్ని అభివృద్ధి, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు కమిషన్ వార్డ్ కౌన్సిలర్ నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెల కృష్ణారావు ,చావా హరినాథ్, ధన మూర్తి ఉన్నారు.

## తమ్మర వాగును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు**

**జేసీబీలతో చెత్త తొలగింపు పనుల ప్రారంభం**



**కోదాడ, జూన్ 4 (మీడియా టుడే)–:**
కోదాడ మున్సిపల్ పరిధిలో ప్రవహిస్తున్న తమ్మర వాగు కారణంగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో తమ్మర వాగు ఉప్పొంగి పలు కాలనీల్లోకి వరద నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ నర్సయ్య కలిసి తమ్మర వాగును గురువారం పరిశీలించారు.వాగులో పేరుకుపోయిన చెత్తాచెదారం, మట్టి, కలుపు మొక్కలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయని గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. జేసీబీల సహాయంతో వాగులోని చెత్తను తొలగించే పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో వరద నీరు కాలనీల్లోకి చేరకుండా, నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీఓ సూర్య నారాయణ కమిషనర్ రమాదేవి లుమాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా వర్షాకాలానికి ముందే వాగుల శుభ్రత పనులు చేపడుతున్నామని చెప్పారు. ఎర్నేని వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కౌన్సిలర్ నర్సయ్య స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ్మర వాగు పరిసరాల్లో మరిన్ని అభివృద్ధి, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు కమిషన్ వార్డ్ కౌన్సిలర్ నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెల కృష్ణారావు ,చావా హరినాథ్, ధన మూర్తి ఉన్నారు.

## అలుపెరుగని హక్కుల బాటసారి సుబ్బారావు సార్

**మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 4:**
మానవ హక్కుల వేదిక వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు,ఈ రోజు, 04– జూన్ 2026,వారి స్వస్థలం మిర్యాలగూడ గూడ లో మరణించారని వారికి మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించినారు ఎ=ఖీ రాష్ట్ర నాయకులు జీ .మోహన్ మాట్లాడుతూ సుబ్బారావు సార్ కు గత ఏడు దశబ్దాలు గా అన్ని ప్రజా ఉద్యమాలతో సంబంధాలు ఉన్నాయి.హక్కుల ఉద్యమం, హేతు వాద ఉద్యమం, ఉపాధ్యాయ, విద్యార్థి ఉద్యమం, నల్గొండ లో జల సాధన కోసం జరిగిన ఉద్యమశీ,ప్రజలను చైతన్య పరిచే జనవిజ్ఞాన ఉధ్యమం,యురేనియం వ్యతిరేక ఉద్యమం,విద్యా ప్రేయివేటీకరణకు జరిగిన ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఆందోళన,ఇంకా ఎన్నో ఉద్యమాల్లో ఆయన అడుగులు వేసి నడిచాడు.అన్ని ఉద్యమాలకు ఆయన కేంద్ర బిందువు.హక్కుల నేత బాలాగోపాల్ కు సన్నిహితుడు.ఆయనకున్న ఆశేషశిష్య గణశీ ఆదర్శ ఉపధ్యాయుడైనా ఆయన గురించి వాళ్ళ కుటుంబాల లో ఎప్పుడూ చెప్పుకుంటూనే ఉంటారు.సుబ్బారావు గారు జీవితాంతం తాను నమ్మిన విశ్వాసలను, విలువలను కాపాడుకున్న వ్యక్తి అని సుబ్బారావు గారు, పౌర, మానవ హక్కుల సంఘాలలో నిబద్ధత తో పని చేశారన్నారు.ఈ కార్యక్రమం లో మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి,జిల్లా నాయకులు గడ్డం వెంకటరమణ, శివ,చింతమల్ల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డ బస్వాపురం గ్రామసభలో పచ్చదనం, పరిశుభ్రతపై అధికారుల దిశానిర్దేశం



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, జూన్ 4**
చిన్నంబావిమండలంలోని గడ్డ బస్వాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు,పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అధికారులు గ్రామస్థులతో చర్చించారు.ఈ సందర్భంగా ఏపీఓ ధనుంజయరాజు మాట్లాడుతూ.. గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణ కోసం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.వర్షాకాలంలో ఇంటి పరిసరాలు, తొట్లు, పాత టైర్లు, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు వారానికి ఒకసారి నిల్వ నీటిని తొలగించాలని, దోమల లార్వా పెరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జూలైలో చేపట్టనున్న మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే వర్షాల కారణంగా కూలిపోయే ప్రమాదం ఉన్న పాత మిద్దెలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పరిశుభ్రత, పచ్చదనం, నీటి సంరక్షణతోనే ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, సర్పంచ్ మల్దకల్, ఉపసర్పంచ్, నాగపూర్ బీసన్న, వార్డు సభ్యుడు రాముడు, మాజీ సర్పంచ్ రాణమ్మ, ఉపాధ్యాయుడు వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ వేనమ్మ, ఆయా పుష్ప, సీనియర్ మేటి శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మహిళా సమాఖ్య 72వ వ్యవస్థాపక దినోత్సవం

**-మహిళల పక్షాన చారిత్రిక పోరాటాలు - ఏపూరి లతాదేవి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మహిళల పక్షాన భారతదేశంలో చారిత్రిక పోరాటాలను నిర్వర్తించిన ఘనత భారత మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఎడబ్ల్యూ)కు దక్కుతుందని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. దశాబ్దాల పోరాట చరిత్రలో అనేక పోరాట విజయాలను మహిళా సమాఖ్య సాధించిందని ఆమె తెలిపారు. మహిళా సమాఖ్య 72వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య పతాకాన్ని ఏపూరి లతాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా –అధ్యక్షురాలు బత్తినేని నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు –గడిచిన మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కొంటునే ఉన్నారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందు వరుసలో ఉండి పని చేస్తున్నా వివక్ష పోవడం లేదన్నారు. చట్టాలు అక్రమార్కులకు, కామాంధులకు చుట్టాలుగా మారుతున్నాయని లతాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. భారత మహిళా సమాఖ్య అనేక చారిత్రిక పోరాటాలను నిర్వహించిందని ప్రస్తుతం మహిళలు అనుభవిస్తున్న చట్టాల వెనుక మహిళా –సమాఖ్య పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతున్నామని కానీ డిలిమిటేషన్ తో ముడిపెట్టి మహిళా –రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నారని లతాదేవి ఆరోపించారు. మహిళల చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని, వివిధ కేసులకు – సంబంధించి ఫాస్ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణ న్యాయం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని లతాదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు పోటు కళావతి, జిల్లా బాధ్యులు జమ్ముల లక్ష్మి, మందడపు రాణి, దండి రాజేశ్వరి, ఓరుగంటి ప్రమీల, భవాని, సృజన, కృష్ణవేణి, సౌజన్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయాల్లో పారదర్శకతకు 'ఫ్రేమ్‌వర్క్ ఫర్



**,షాద్ నగర్ నియోజకవర్గ మీడియా టుడే ప్రతినిధి**
అందించేందుకు వ్యవసాయ శాఖ కొత్త చర్య రైతులకు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా సులభంగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన ఎరువులను సులభంగా నమోదు చేసుకుని కొనుగోలు చేయవచ్చుయాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ కూడా విడుదల చేశారు రైతులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని తమ వివరాలను నమోదు చేసి ఎరువుల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయవచ్చుఅధికారుల ప్రకారం ఈ యాప్ ద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువులు అందే అవకాశం ఉంటుంది రైతుల వివరాలు భద్రంగా ఉండేలా ప్రత్యేక భద్రతా ప్రమాణాలను కూడా అమలు చేశారు యాప్ ద్వారా ప్రస్తుతం ఎన్పీకే ఎంఓపీ,ఎస్ఎస్పీ,కాంప్లెక్స్ ఎరువులు, జింక్ సల్ఫేట్, బోరాన్ ఎరువులు తదితర ఎరువులను పొందే అవకాశం కల్పించారు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని ఎరువుల కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసుకోవాలని కోరారు గ్రామ స్థాయిలో కూడా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యాప్ వినియోగంపై సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు,

## కొత్తూరులో వృద్ధురాలి పింఛన్ డబ్బులు లాకెళ్లిన దొంగ అరెస్ట్: కేసు నమోదు చేసిన పోలీసులు



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
పోస్ట్ ఆఫీస్‌లో పింఛన్ డబ్బులు తీసుకొని వెళ్తున్న ఓ వృద్ధురాలిని మోసగించి, ఆమె వద్ద నుండి బలవంతంగా నగదు లాక్కొని పారిపోయిన నిందితుడిని కొత్తూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జంగగల లక్ష్మమ్మ (70) భర్త నరసింహ బుధవారం జూన్ 3 ఉదయం 11:30 గంటల సమయంలో కొత్తూరు పోస్ట్ ఆఫీస్‌కు వెళ్ళి తన వృద్ధాప్య పింఛన్ డబ్బులు ?2,000 తీసుకున్నారు. ఆ డబ్బును చేతిలో పట్టుకొని ఆమె నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా, కొత్తూరులోని వివిఎన్ఆర్ (ఎచీ=) చికెన్ సెంటర్ సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై ఆమె వద్దకు వచ్చాడు."అవ్వా.. పింఛన్లు ఇస్తున్నారా?" అని సదరు వ్యక్తి నమ్మబలుకుతూ అడగడంతో, లక్ష్మమ్మ నిజమేనని నమ్మి తన చేతిలో ఉన్న ?2,000 రూపాయలను చూపించింది. అంతే క్షణాల్లో ఆ గుర్తు తెలియని వ్యక్తి ఆమె చేతిలో ఉన్న డబ్బును బలవంతంగా లాక్కొని బైక్‌పై అక్కడి నుంచి వేగంగా పారిపోయాడు. ఈ విషయమై లక్ష్మమ్మ తన కుటుంబ సభ్యులతో చర్చించి, గురువారం జూన్ 4 కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.కేసు నమోదు చేసిన కొద్ది గంటల్లోనే కొత్తూరు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం కొత్తూరు బస్టాండ్ సమీపంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి పోలీసులను చూసి అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో, పోలీసులు అతడిని ఆపి నిలదీశారు.పోలీసుల విచారణలో ఆ వ్యక్తి కొత్తూరు మండలం, గూడూరు గ్రామానికి చెందిన బ్యాగరి మహేష్‌గా గుర్తింపు పొందాడు. నిన్న (బుధవారం) పోస్ట్ ఆఫీస్ వద్ద వృద్ధురాలిని బెదిరించి ?2,000 లాక్కొని పారిపోయింది తానేనని నిందితుడు పోలీసుల ఎదుట తన నేరాన్ని అంగీకరించాడు.నిందితుడిని అరెస్ట్ చేసిన కొత్తూరు పోలీసులు, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం అందించారు. వృద్ధులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి మోసాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 7వ వార్డు సభ
షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల" కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వార్డులో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజా పాలన ద్వారా ప్రజల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో వార్డు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడ తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, 7వ వార్డు కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు మురళీమోహన్, అప్పి, దిలీప్, బచ్చలి నరేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీశైలం గౌడ్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్, చందూలాల్, జయప్రకాశ్, మనీష్, అర్జున్, లక్ష్మణ్, మంచిరేవుల అశోక్, రాజు గౌడ్, మంగ అశోక్, కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్ మీడియా టుడే న్యూస్ జూన్ 4:**
తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని వేడుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వర్గాల రాజ్యాధికారం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని బీసీ కులాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ "ఆర్టీసీ"ఎంప్లాయ్ లీడర్, మహాత్మ గాంధీ బస్సు స్టేషన్ ఎంప్లాయ్ జె. జంగయ్య యాదవ్, రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ అశోక్, రజక సంఘం కిషోర్ మరియు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొని గడ్డం ప్రసాద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

మీడియా టుడే
శుక్రవారం, జూన్ 5, 2026

## పందెం కోడి దాడిలో చంటి కోడిపిల్లకి తీవ్రగాయాలు

**కోదాడ, జూన్ 04 మీడియా టుడే**



కోదాడ పట్టణం లో ఆకర్షణీయ మైన ఉపాధి ఉండడంతో జంతు యజమాని ఒకరు 50 పందెం కోళ్లను ప్రేమతో పంచుతున్నాడు. నెల రోజుల పిల్లకి నిన్న 1500 బేరం వచ్చినా అమ్ముకోలేదు. అనుకోకుండా రాత్రిపూట పందెం కోడి పంజరంలోకి వెళ్లింది కోడిపిల్ల . అంతే స్వజాతి చంటి పిల్ల అనే కనికరం లేకుండా తొడలు, ఛాతీ , పొట్ట, వెన్ను, మెడ భాగాల్లో తీవ్రగాయాలయ్యేలా పొడిచి రక్తసిక్తం చేసింది కోడిపిల్లను. రక్తంతో పడిపోయిన కోడిపిల్లను ఉదయం యజమాని గమనించి తల్లడిల్లుతున్న హృదయంతో వైద్యానికి ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. గాయాల తీవ్రతను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య శస్త్ర చికిత్స ద్వారా 5 చోట్ల పగిలిన కండను, చర్మాన్ని కుట్లు వేసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. విశేషం ఏంటంటే నెలరోజుల కోడి పిల్ల 5 చోట్ల తీవ్రమైన గాయాలకు కుట్లు వేయించుకుంటుంటే దానిని తీసుకువచ్చిన యజమానులు గాయాల తీవ్రత , శస్త్ర చికిత్స చూడలేక ఒకరి తరువాత ఒకరు ఇద్దరు కళ్లు తిరిగి పడిపోగా పక్కనే ఉన్న వారు పట్టుకొని కూర్చోబెట్టి సేద తీర్చడం జరిగింది

చికిత్సలో సిబ్బంది చంద్రకళ పాల్గొన్నారు

## అకాలవర్షం అన్నదాతల ఆగమాగం



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 4**

అకాల వర్షంతో అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తుంది. గురువారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోయి రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రామాయంపేట మండలం రాయిలాపూర్, ఆర్ వెంకటాపూర్, సుతార్ పల్లి గ్రామాలలో భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద తూకం వేసి ఉంచిన సుమారు 6000 బస్తాల ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ఇళ్లపై కప్పులు లేచిపోయాయి. ప్రగతి ధర్మారం గ్రామంలో పలుచోట్ల వ్యవసాయ పొలాల వద్ద పిడుగులు పడినట్టు స్థానికులు తెలిపారు. రెండు నెలలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతున్నామని, లారీలు, హమాలీల కొరత కారణంగా ధాన్యం ఎక్కడికి అక్కడ పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే లారీలు ఏర్పాటు చేసి దాన్యం తరలించాలని కోరుతున్నారు.

## 'మీ సురక్ష--మా భద్రత'పై అవగాహన కార్యక్రమం

### - నాచారంలో మహిళల భద్రత, మాదకద్రవ్యాల నివారణ, ఆన్‌లైన్ మోసాలపై సూచనలు



**ఉప్పల్, జూన్ 4 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం పోలీస్ స్టేషన్, మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ నగర్, కురుమ సంఘం ప్రాంతంలో 'మీ సురక్ష--మా భద్రత' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్ఐలు మైబెల్లి, ప్రభాకర్ రెడ్డి ఇంటి పనివారు, వాచ్‌మెన్‌లు, కేర్‌టేకర్ల ధృవీకరణ, మాదకద్రవ్యాల నివారణ, మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ నగర్, కురుమ సంఘం ప్రాంతాల ప్రజలు, కాలనీ కమిటీ సభ్యులు, ఇంటి యజమానులు, నివాసితులు పాల్గొని భద్రతా సూచనలను తెలుసుకున్నారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పోలీసులు పేర్కొన్నారు.

## నగరంలో పలు కుటుంబాలను పరామర్శించిన అర్బన్ జిల్లా అధ్యక్షుడు నాదెండ్ల దీపక్ చౌదరి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**



ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ నివాసి ఏడు నూతల సరళా దేవి ఇటీవల శివైక్యం చెందినారు. ఆ సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పారు. అదేవిధంగా 48వ డివిజన్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి. భోజడ్ల సత్యనారాయణ కు ఇటీవల జరిగిన స్వల్ప ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులతో జరిగిన ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఈసీ నెంబర్ జోగుపర్తి ఉపేందర్ 45వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ , నగర కాంగ్రెస్ నాయకులు పల్లె సాయికిరణ్ 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు జహీర్ మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం

**భూ సేకరణకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి**

**భూ సేకరణ కోసం రూ.184 కోట్ల నిధులను మంజూరు**

**రూ.34 కోట్ల నష్టపరిహారం చెల్లింపులకు సిద్ధం**

**మొత్తం 212 మంది భూ నిర్వాసితుల నుంచి సుమారు 3.11 ఎకరాల సేకరణ**



రంగారెడ్డి జిల్లా చటాన్‌పల్లి రైల్వే జంక్షన్ వద్ద ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం రూ.184 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భూ యజమానులకు పరిహారం చెల్లించేందుకు మరో రూ.34 కోట్లు కూడా కేటాయించినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 212 మంది భూ నిర్వాసితుల నుంచి సుమారు 3.11 ఎకరాల స్థలాన్ని సేకరించనున్నారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. చటాన్‌పల్లి రైల్వే జంక్షన్ వద్ద తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుండటంతో పాటు, రైల్వే గేటు మూసివేసే సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎన్నో ఏళ్లుగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కోరుతూ వస్తున్నారు. ఇప్పటికే భూ సేకరణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియలు పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దీంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కృషి ఫలించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భూ సేకరణ పూర్తయి నిర్మాణ పనులు ప్రారంభమైతే చటాన్‌పల్లి, షాద్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభించనుంది. నిన్న తహశీల్దార్ కార్యాలయం వద్ద ఫరూక్ నగర్ మండల పరిధి లోని చటాన్ పల్లి రైల్వే గేట్ నం ఎల్.సి నంబర్ 27 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు భూ సేకరణ కొరకు సేకరించిన విస్తీర్ణం యొక్క యాజమానులతో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సంబంధిత యజమానులకు వారు కోల్పోతున్న విస్తీర్ణం మరియు ఇతర నిర్మాణాల పై వివరించడం అయినది , ఇట్టి సమావేశం నకు స్థానిక భూ సేకరణ అధికారి మరియు ఆర్డీవో ఎన్ఆర్ సరిత, స్థానిక తహశీల్దార్ నాగయ్య మరియు సంబంధిత రైల్వే అధికారులు స్థానిక రెవెన్యూ సిబ్బంది మరియు భూ సేకరణలో విస్తీర్ణం కోల్పోతున్న సంబంధిత యజమానులు పాల్గొన్నారు

# 40 ఏళ్లు గా శ్రీశైలం నిర్వాసితుల గోడు వినిపించడం లేదా

**98 జీవోను వెంటనే అమలు చేయాలి:**

**బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య**




**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 4:**

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవో 98 తీసుకొచ్చారు. జీవోను వెంటనే అమలు చేయాలని బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవో అమలులో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది నిర్వాసిత కుటుంబాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్వాసితులకు 98 జీవో కింద లభించాల్సిన హక్కులు దానం కాదని, అవి వారి రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. గత సంవత్సరం జటపోల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితుల డిమాండ్లు న్యాయమైనవేనని, వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు తప్ప అమలు చేయలేదని గుర్తు చేశారు. అదే సభలో మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు 6సార్లు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉన్నప్పటికిని నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా మాట్లాడినప్పటికీ, హామీలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ముఖ్యమంత్రులు మారుతున్నారు, కానీ రాష్ట్రానికి వెలుగులు నింపిన శ్రీశైలం నిర్వాసితుల జీవితాలో మాత్రం చీకట్లో మిగిలాయి... వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు."రాష్ట్ర అభివృద్ధి కోసం అన్నీ కోల్పోయిన నిర్వాసితులకు 40 ఏళ్లుగా న్యాయం జరగకపోవడం బాధాకరం. ఈ గోడు పాలకులకు వినిపించడం లేదా..? నిర్వాసిత కోల్పోయిన ఇళ్లు.. బంగారంలాంటి భూములు, హక్కులు మాకు కావాలి. 98 జీవో అమలు చేసి ఉద్యోగాలు, భూ హక్కులు కల్పించకపోతే గత పాలకులకు పట్టిన గతే ప్రస్తుత పాలకులకు కూడా వచ్చే ఎన్నికల్లో తప్పదు" అని బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య హెచ్చరించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉద్యోగ భద్రత, నష్టపరిహారం, అవకాశాలు, పునరావాసం, భూ హక్కులు కల్పించేలా చర్యలుతీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వాసితుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని, వారి హక్కులను కాలరాస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు. 40 ఏళ్లుగా న్యాయం కోసంఎదురు చూస్తున్నశ్రీశైలం98+శీ ,నిర్వాసితుల వారి కన్నీళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి ప్రశాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను రైతులు వినియోగించుకోవాలి.. బండారు



మీడియా టుడే ఎర్రుపాలెం:

ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తుందని ఏఎంసి చైర్మన్ బండారు నరసరావు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు మరియు అయ్యవారిగూడెం సొసైటీలో రైతులకు జీలుగులు పంపిణీ కార్యక్రమాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయితీపై రైతులకు అందిస్తున్న జీలుగులను సద్వినియోగం చేసుకొని దిగుబడి వచ్చే విధంగా సాగు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ, స్థానిక సర్పంచి కోట కన్నమ్మ, మీనవోలు సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జానీ భాష,ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి,అయ్యవారిగూడెం సొసైటీ అధ్యక్షులు గొల్లపూడి జయమ్మ, సర్పంచ్ కలసాని నాగరాజు, మండల నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గుడ్డెం దొడ్డి పంపుహౌస్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి.**

**జిల్లా ప్రాజెక్టులపై ఫోటో ఎగ్జిబిషన్, పీపిటి ప్రజెంటేషన్ ఎమ్మెల్యే**

**సీఎం పర్యటనకు భారీ బందోబస్తు.**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (జూన్ 4)**



జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు. గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు పశు సంవర్ధక, మత్స్య శాఖ వాకిటి శ్రీహరి కర్నాటక మంత్రి బోసురాజు లకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు అల్లంపూర్, విజయుడు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎస్పీ శ్రీనివాసరావు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం మంత్రివర్యులు ఎమ్మెల్యే కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి తిలకించారు. ప్రాజెక్టుల పైన ఎమ్మెల్యే ఏర్పాటుచేసిన వీడియో డాక్యుమెంటరీని సీఎం మంత్రులు ఎమ్మెల్యే వీక్షించారు. సీఎంకి గద్వాల్ ఎమ్మెల్యే అభివృద్ధిలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రము అందజేశారు. గూడ్డెం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచుటకు రేలంపాడు రిజర్వాయర్ సిపిఐ సమస్యను గ్రౌటింగ్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు ఇరిగేషన్ రోడ్డులో మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయుటకు కోరారుజవహర్ నెట్టెంపాడు కెనాల్లకు లైనింగ్ చేయుటకు నిధులు మంజూరు చేయుట గుర్రం గడ్డ బ్రిడ్జి నిర్మాణ పనికి రివైజ్డ్ ఎస్టిమేట్స్ కు అప్రూవల్ ఇచ్చుటకు గూడెం దొడ్డి స్టేజ్ -1 స్టేజ్ టు పంప్ హౌస్ ల దగ్గర సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయుట కోరారు. గూడ్డెం దొడ్డి రిజర్వాయర్ దగ్గర 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిని కేటాయించుటజూరాల దగ్గర బృందావన్ గార్డెన్ నిర్మాణానికి పెండింగ్ బిల్లులు త్వరితగతిన విడుదల చేయాలని కోరారుఅనంతరం తిరిగి వెళ్లే సమయంలో సీఎం పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులకు, మీడియా ప్రతినిధులకు,అభివాదం చేస్తూ కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు సీఎంకు పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలతో పాటు, పకడ్బందీ ఏర్పాట్లు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారం, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్, ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103